తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
29 మార్చి 2025
పేజీలు : 8



# ఉచిత ఆర్మీ రిక్రూట్మెంట్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

◆ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ◆ 2 నెలలపాటు అభ్యర్థులకు వసతితో పాటు ఉచిత శిక్షణ

**పెద్దపల్లి,మార్చి 28(జనంసాక్షి) :** ఆర్మీ రిక్రూట్మెంట్ టెస్టులో ఉత్తీర్ణత సాధించేందుకు గాను పెద్దపెల్లి జిల్లా అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ రాత పరీక్షకు ఆసక్తి గల అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు చేపట్టిన అభ్యర్థుల ఎంపిక కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అగ్ని వీర్ ద్వారా ఇండియన్ ఆర్మీ లోకి రిక్రూట్మెంట్ కొరకై 2025- 26 సంవత్సరముకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు రాత పరీక్ష,శరీర దారుఢ్యం కు సంబంధించిన శిక్షణను పూర్తి వసతితో అందించేందుకు నిర్ణయించామని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి ఆసక్తి గల 359 అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించామని , నేడు 240 మంది అభ్యర్థులు రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియం నకు చేరుకున్నారని, వీరికి రిటైర్డ్ ఆర్మీ జవాన్ల పర్యవేక్షణలో రన్నింగ్ ఇతర ఫిజికల్ , మెడికల్ టెస్ట్ లు నిర్వహించా మని అన్నారు. టెస్ట్ లలో అర్హత సాధించిన అభ్యర్థులకు పూర్తి స్థాయిలో రెండు మాసాల పాటు వ్రాత పరీక్ష,శరీరం దారుఢ్యం సంబంధించిన శిక్షణను వసతి తో కూడా కలిపి ఎన్.టి.పి.సి సహకారంతో పూర్తి స్థాయిలో ఉచితంగా అందిస్తున్నారని, ఉచిత శిక్షణను అభ్యర్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా యువజన%ఃడ% క్రీడా అధికారి సురేష్ ,రామగుండం ఏసిపి రమేష్,మిలిటరీ జవాన్ మహిపాల్ రెడ్డి ,ఇతర సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి

## జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

**రుద్రంగి మార్చి 29( జనం సాక్షి)** రుద్రంగి పోలీస్ స్టేషన్లతో పాటుగా రుద్రంగి మానాల చెక్ పోస్ట్ ,పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిబ్బంది పని తీరు,సర్కిల్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు,అక్రమ బెట్టింగ్ ,గేమింగ్ యాప్స్ కలుగు అనర్థాలపైమరియు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని, గ్రామ స్థాయిలో ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేసుకోని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. స్టేషన్ల పరిధిలో ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహనల తనిఖీలు నిర్వహించాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్పీ వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ అశోక్,పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# యువతే లక్ష్యంగా పరువు హత్యలు



- ✧ ప్రేమ పేరుతో గాలిలో కలిసిపోతున్న యువత ప్రాణాలు
- ✧ పెరిగిపోతున్న పరువు హత్యలు
- ✧ మంట కలిసిపోతున్న మానవత్వం,కులాల పేరుతో కలహాలు, బజారున పడుతున్న నైతిక విలువలు
- ✧ సంచలనం సృష్టించిన ముప్పిరి తోట పరువు హత్య
- ✧ యువకుడిని దారుణంగా గొడ్డలితో నరికిన వైనం
- ✧ సంఘటన స్థలానికి చేరుకున్న డిసిపి కరుణాకర్.

ఏ సి పి గజ్జి కృష్ణ

2లో

# ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగ నిలుస్తాయి

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**చందుర్తి (జనంసాక్షి):** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగ నిలుస్తాయని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీకగ నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు గొట్టె ప్రభాకర్,మ్యాకల గణేష్, గంట మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ సఫాయి జీతాలు వెంటనే చెల్లించాలని ఎంపీడీవో కు వినతిపత్రం

**సుల్తానాబాద్,మార్చి 28(జనంసాక్షి) :** గత ఐదు సంవత్సరాలుగా సుల్తానాబాద్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో పనిచేసే సఫాయి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఆవునూరి సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్యదర్శన్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ వేతనాలతో పనిచేసే సఫాయి కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సఫాయి కార్మికులకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించి వారిని ఆదుకోవాలని ఆవునూరి సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ఆషాడం ముఖేష్, జిల్లా నాయకులు ఏ దులశంకర్ క్యాదాషి రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.






## శాతవాహన యూనివర్శిటికి న్యాయ, ఇంజనీరింగ్ కళాశాలు మంజూరు

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 28 (జనంసాక్షి) :**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని శాతవాహన విశ్వవిద్యాలయకు అనుబంధంగా యూనివర్శిటీ లా కాలేజీ, యూనివర్సిటీ ఇంజనీరింగ్, సాంకేతిక కళాశాల అనుమతి ఏర్పాటుకు సంబంధిత జీ.వో 18,19 విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని పెద్దపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ ఇరికి మహేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీకి లా కళాశాలకు 23 కోట్లు, మొదటి సంవత్సరం 60 సీట్లుతో, ఇంజనీరింగ్ కళాశాలకు 44 కోట్లు, ఒక్కక బ్యాచ్‌లో 60 సీట్లు మంజూరు కృషి చేసినట్లు తెలిపారు. ఆనాడు 2008లో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో కరీంనగర్ జిల్లాకు యూనివర్శిటీ కోసం 200 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం కృషి చేసిందని, దాన్ని బిఆర్ఎస్ పార్టీ అధికారంలో వున్న 10 సంవత్సరాలు రాష్ట్రంలో వున్న యూనివర్శిటీలను నిర్వీర్యం చేసి ఒక వైస్ ఛాన్సలర్లను నియమించలేదన్నారు. విద్యా వ్యవస్థకు తీరని నష్టం చేసిందని, ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అన్ని యూనివర్శిటీకు విసిలను, నిధులను నియమాకలు చేపట్టిందన్నారు. దీనికిగాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క్,ఉమ్మడి జిల్లా మంత్రి ఐటి పరిశ్రమల శాఖ శ్రీధర్ బాబు, బీసీ రవాణా శాఖ మంత్రి పోన్న ప్రభాకర్ గౌడ్, రామగుండం శాసన సభ్యుడు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్‌లకు యువజన కాంగ్రెస్ పెద్దపల్లి శాఖ మహేష్, కుదుపాక నిఖిల్, రాజ్ కుమార్, ప్రశాంత్ గౌడ్‌లు కృతజ్ఞతలు తెలిపారు.



## 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' సన్నాహక సమావేశం

**కోనరావుపేట(జనంసాక్షి):**
కోనరావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ పాదయాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ కోఆర్డినేటర్ జిల్లా ఇంచార్జ్ మహమ్మద్ అవేజ్ మండల ఇంచార్జ్ గడ్డం నర్సయ్యలు హాజరయ్యారు. అవేజ్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక విధానాలు ఆవలంబిస్తోందన్నారు. గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికై 100సంవత్సరాలు పూర్తైన సందర్భంగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం కోసం దేశ వ్యాప్తంగా ఏఐసీసీ పిలుపు మేరకు ప్రతి ఒక్క కార్యకర్త పాదయాత్రలో పాల్గొని దేశ స్వాతంత్ర కోసం రాజ్యాంగ నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని ప్రజలకు వివరిస్తూ బీజేపీ విభజన రాజకీయాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లన్న, జిల్లా ఉప అధ్యక్షులు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శులు చందనగిరి గోపాల్, గొట్టె రుక్మిణి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రభాకర్, డైరెక్టర్లు మేకల ప్రభాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు మందాల లింబయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతే లక్ష్యంగా పరువు హత్యలు

**◆ ప్రేమ పేరుతో గాలిలో కలిసిపోతున్న యువత ప్రాణాలు ◆ పెరిగిపోతున్న పరువు హత్యలు ◆ మంట కలిసిపోతున్న మానవత్వం,కులాల పేరుతో కలహాలు,బజారున పడుతున్న నైతిక విలువలు ◆ సంచలనం సృష్టించిన ముప్పిరి తోట పరువు హత్య ◆ యువకుడిని దారుణంగా గొడ్డలితో నరికిన వైనం ◆ సంఘటన స్థలానికి చేరుకున్న డిసిపి కరుణాకర్.ఏ సి పి గజ్జి కృష్ణ**

**సుల్తానాబాద్,మార్చి 28(జనంసాక్షి) :**
మానవత్వం అనేది లేకుండా, కులాల పేరుతో జరిగే ప్రేమ వ్యవహారాల వల్ల రోజురోజుకు సమాజంలో పరువు హత్యలు పెరిగిపోతున్నాయి. తెలిసి తెలియని వయసులో జరిగే ప్రేమ వ్యవహారాల వల్ల ఎన్నో కుటుంబాలు బజారున పడి చివరికి జైలు శిక్షలు పడే పరిస్థితి దాపురించింది. పరువు హత్యలు యువకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంది అన్న అతిశయోక్తి లేదు. కులాలు అంతరించిపోతున్న నేటి తరుణంలో పరువు హత్యలకు పాల్పడుతూ, క్షణికావేశంలో హత్యల వరకు పలు సంఘటనలు దారితీస్తున్నాయి.ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో జరిగిన పరువు హత్య రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.ఓ యువతి ప్రేమ వ్యవహారం పరువు హత్య వరకు దారి తీసిన ఘోరమైన సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే, ముప్పిరి తోట గ్రామానికి చెందిన పూరెల్ల సాయికుమార్ (17) దారుణ హత్యకు గురయ్యాడు. తన కూతురుతో ప్రేమ వ్యవహారం కొనసాగిస్తున్నాడు అన్న నిపంతో యువతి తండ్రి సదయ్య, సాయికుమార్, జన్మ దినోత్సవ రోజున నిఘపెట్టి గొడ్డలితో దాడి చేసి హత్య చేశాడు. పుట్టినరోజు వేడుకలే సాయికుమార్ మృతికి కారణమైంది. గామ శివారులో తన తోటి స్నేహితులతో పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటున్న సాయి కుమార్ ను యువతి తండ్రి సదయ్య కనికరం లేకుండా పరుగులు పెడుతున్న వెంటాడి మరి గొడ్డలితో సాయికుమార్ ను హత్య చేయడం పలువురిని కలవరపరిచింది.సామాజిక వర్గాల మధ్య చిచ్చు రేపే విధంగా ప్రేమ వ్యవహారాలలో చేసుకునే అధిక జోక్యంతో ఎంతోమంది యువత ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి అన్న సత్యం లేకపోలేదు. డిసిపి కర్ణాకర్ తో పాటు



ఏసిపి గజ్జి కృష్ణ, సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలోని పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. సాయికుమార్ మృతదేహాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. సాయికుమార్ హత్యతో ముప్పిరితోట గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. సాయికుమార్ కుటుంబ సభ్యుల రోదనలతో గ్రామం మారు మ్రోగింది.

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల సన్నాహకా సమావేశం




**బోయిన్ పల్లి మార్చ్ 28 (జనంసాక్షి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం పాదయాత్రలు బోయినపల్లి మండలంలోని 23 గ్రామాల్లో అమలు చేయడానికి బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం శుక్రవారం రోజున బోయినపల్లి మండల కేంద్రం లోని చెన్నడి రాధమ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమనికి మండల కో ఆర్డినేటర్ గా బొద్దు రాములు,రావడం జరిగింది వచ్చే నెల ఏప్రిల్ 2వ తారీకు నుండి మండలం లో అన్ని గ్రామాల్లో పాదయాత్రలు మొదలవుతాయని కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ రాజ్యాంగం పట్ల అనుసరిస్తున్న తిరుకు నిరసనగా ప్రతి గ్రామంలో పాదయాత్ర చేస్తూ ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండల కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పంజాబ్, చండీగఢ్ లలో రైతులపై పోలీసుల అణచివేతకు వ్యతిరేకంగా బోధన్ లో నిరసన






**బోధన్, మార్చి 28 ( జనంసాక్షి ) :** పంజాబ్ లో పోలీసుల అణచివేతకు వ్యతిరేకంగా, రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని దేశవ్యాప్తంగా శుక్రవారం నిరసన కార్యక్రమాలను చేయాలంటూ సంయుక్త, కిసాన్, మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా బోధన్ పట్టణంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ కే యం ఆధ్వర్యంలో ధర్నా చేసి, డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బి. మల్లేష్ మాట్లాడుతూ, రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతుల అప్పులను మాపీ చేయాలంటూ మరియు రైతులకు మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ అట్లాగే దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న రైతాంగ డిమాండ్లను పరిష్కరించాలంటూ రైతులు పోరాడుతుంటే, వారి సమస్యలను పరిష్కరించకపోవును మోడీ పోలీసుల చేత రైతు నాయకులను, కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి జైళ్ళ లో పెడుతుందని తీవ్రంగా విమర్శించారు. పంజాబ్ లోని రైతులు ఖనౌరి, శంభు సరి హద్దుల్లో శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే, జగ్జీత్ సింగ్ దల్లేవార్, శ్రావణ్ సింగ్ పాన్ ధర్ తో సహా 350 మంది రైతు నాయకులను కార్యకర్తలను అరెస్టు చేసి, జైల్లో పెట్టారని రైతులు వేసుకున్న టెంట్లు వేదికలను పోలీసులు బుల్డోజర్లతో కూల్చివేసి ట్రాక్టర్లు ర్యాలీలు ఇతర ఉపకరణాలను బలవంతంగా తొలగించారని ఈ నెల మూడు నాలుగు తేదీలలో పంజాబ్ అంతటా ఇలాంటి అణిచివేత కొనసాగిందని, అట్లాగే ఐదు నుంచి చండీగఢ్ లో ఎస్ కే యం ప్రకటించిన ప్రదర్శన, వారం రోజులు ధర్నాను అడ్డుకోవడానికి బల్బీర్ సింగ్ రాజేవాల్, రుల్ద్ సింగ్ మాన్సా వంటి నాయకులతో సహా 800 మందికి పైగా ఎస్ కే ఎం కార్యకర్తలను అరెస్టు చేసి, జైలలో పెట్టారని నిరసన తెలిపే పౌరుల రాజ్యాంగ హక్కు సమాజానికి పునాదిరాయి ని కాలరాచి వేస్తున్నారని ధ్వజమెత్తారు. భారతదేశంలో ప్రతిరోజు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా నేపథ్యంలో వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించి, అప్పుల నుంచి విముక్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గత 15 ఏళ్లలో మోడీ ప్రభుత్వం 16 లక్షల కోట్లు కార్పొరేట్ శక్తుల రుణాలకు మాఫీ చేసిందని, కానీ రైతులకు ఒక్క రూపాయి కూడా రుణాన్ని మాఫీ చేయలేదని వ్యవసాయ సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఎం.ఎస్.పి, రుణమాఫీ తప్పనిసరి కాబట్టి మోదీ వెంటనే వీటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా నాయకులు పడాల శంకర్, అఖిల భారత ప్రతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జి. సీతారాం, సిహెచ్ నారాయణ, పి. శ్రీకాంత్, జి. చంద్రకాంత్,వి.గణపతి, హరి శంకర్, పి. నారాయణ, సయ్యద్ అజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి కాషాయం జెండా ఎగరాలి
# మిట్టపల్లి ప్రవీణ్ కుమార్



**సుల్తానాబాద్, మార్చి 28 (జనంసాక్షి) :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించు కొని ఇంటింటికి కాషాయం జెండా ఎగురవేయాలని బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద కాషాయం జండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నూతన ఉగాది పర్వదిన నూతన సంవత్సరాది పండుగ సందర్భంగా ప్రతి హిందువు తన గుండెల నిండా, హిందుత్వ వాదాన్ని నింపుకున్న విధంగా ఇంటింటికి కాషాయం జెండాను ఎగురవేయాలని సూచించారు.

# నవోదయ ఫలితాలలో 'అక్షర' ప్రభంజనం

**విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**రామడుగు(జనంసాక్షి):** 2025-26 విద్యా సంవత్సరానికి గాను జాతీయ స్థాయిలో నిర్వహించిన నవోదయ ఎంట్రన్స్ ఫలితాలలో గోపాలరావుపేటలోని అక్షర హై స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి సీట్లు పొందారు. ఇద్దరు 6 వ తరగతికి మోక్షశ్రీ, చైత్ర, 9వ తరగతికి వేదశ్య సీట్లు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు. బాగా చదువుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మినుకుల మునీందర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఆమ్దాపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో
# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**బోధన్, మార్చి 28 (జనంసాక్షి) :** బోధన్ మండలం ఆమ్దాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గిర్దవర్ గంగారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం వరి ఏ గ్రేడ్ కు 2320 రూపాయలు, సాధారణ రకం వరికి 2300 రూపాయలను అందించడం జరుగుతుందన్నారు. రైతులు మెరుగైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంకు తీసుకొని వచ్చి మద్దతు ధరను పొందాలని చైర్మన్ గంగారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి ఆర్ రాజేశ్వర్, సహకార సంఘం డైరెక్టర్లు, ఏఈవో, సంఘ పరిధిలోని గ్రామ పెద్దలు, గ్రామ రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో
# డి ఎం హెచ్ ఓ సమావేశం



**వేములవాడ గ్రామీణం మార్చి 28 (జనంసాక్షి):** వేములవాడ గ్రామీణ మండలం హనుమాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రజిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ సిబ్బందికి సమావేశం నిర్వహించారు. పీహెచ్ సి లో అందిస్తున్న సేవల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సి డాక్టర్ దివ్య, సూపర్వైజర్లు ఆంజనేయులు, సత్యవేద, రాజయ్య, గంగమ రాజు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ఇఫ్కో సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**మేడిపల్లి, మార్చి 28(జనంసాక్షి)** మేడిపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో ఇఫ్కో సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోగులకు ఉచితంగా బిపి, షుగర్, దీర్ఘ కాలిక వ్యాధులకు సంబంధించిన పరీక్షలను చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ మిట్టపల్లి రమేష్ రెడ్డి, సీఈఓ బొంద య్య, మండల వైద్యాధికారిని రమ, ఏఎన్ఎం స్వరూప రాణి, స్టాఫ్ నర్స్ రజిత, ఆశా కార్యకర్త మణెమ్మ, సొసైటీ సిబ్బంది రమేష్, రాజ శేఖర్, రాజేశ్వర్, వర్మ, గంగాధర్, మహేష్, గాయత్రి పాల్గొన్నారు.

## జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ ప్రోగ్రాం
# మండల కో ఆర్డినేటర్ ల నియామకం

**కథలాపూర్,,మార్చి 28,(జనంసాక్షి )** ఏఐసీసీ,టీపీసీసీ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండలంలో జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి కథలపూర్ మండల కో ఆర్డినేటర్ గా పుప్పాల కొమురయ్య ను ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సూచన మేరకు నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు.



## పరామర్శ

**ఆర్మూర్, మార్చి 28 ( జనం సాక్షి):**
మున్సిపల్ మాజీ చైర్మన్ త్రివేణి గంగాధర్ మాతృమూర్తి ఇటీవల పరమవదించారు. ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సిఏ రాజశేఖర్ పెద్దకర్మలో పాల్గొని మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి మాజీ చైర్మన్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాంప్రసాద్,కొండి రామచంద్ర,ఫ్లవర్ మర్చంట్ ఇమ్రాన్,సాయి,చరణ్,బండి అనంతరావు పాల్గొన్నారు.

## పది పరీక్షకు ముగ్గురు డుమ్మా

**పెద్ద కొడప్గల్ మార్చి 28 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన భౌతికశాస్త్రం పరీక్షకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్ష కేంద్రం నిర్వహణ ముఖ్య అధికారి రమణారావు తెలిపారు. 254 విద్యార్థులకు 251 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

## మృతుల కుటుంబానికి పరామర్శ



**పిట్లం,మార్చి28,(జనం సాక్షి)**
మండల పరిధిలోని మద్దెల చెరువు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు మెంబర్,బండారి గంగవ్వ, బొల్లక్పల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పోచయ్య కొన్ని రోజుల క్రితం మరణించారు. శుక్రవారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతరావ్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం అండగా ఉంటామని అన్నారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్యాల సాయి చరణ్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ముస్తాబాద్ మార్చి 28( జనం సాక్షి):**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల దేవేందర్, శారద దంపతుల కుమారుడు సాయి చరణ్ మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన మీ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆయన అంట గ్రంథం చైర్మన్, నాగుల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్ల బాల్ రెడ్డి, మాజీ సర్పంచి ఓరగంటి తిరుపతి, అగుళ్ల రాజేశం, కొండల్ రెడ్డి, మిరుదొడ్డి భాను, తాళ్ల విజయ రెడ్డి, గూడెం దేవేందర్, తాళ్ల రాజు,తదితరులు పాల్గొన్నారు.



## ఒకే దేశం ఒకే ఎన్నికపై వర్క్ శాప్ కార్యక్రమం నిర్వహించిన బిజెపి మండల అధ్యక్షులు మడుపు శ్రీనివాస్



**నాగిరెడ్డిపేట్,మార్చి 28 (జనంసాక్షి)**
భారతీయ జనతా పార్టీ నాగిరెడ్డిపేట్ మండల శాఖ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నికపై బిజెపి దృష్టి కోణం అంశంపై బీజేపీ మండల అధ్యక్షులు మడుపు శ్రీనివాస్ అధ్యక్షతన వర్క్ శాప్ కార్యక్రమం శుక్రవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సాని దత్తురాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకేసారి దేశం మొత్తం ఎన్నికల నిర్వహించడం వల్ల ఆర్థికంగా ఎంతో ఖర్చు ఆదా అవుతుందని రాజకీయ పార్టీలకి పోటీ చేసే అభ్యర్థులకు కూడా ఆర్థిక ఖర్చుతో పాటు సమయం వృధా అవ్వదని అన్నారు. అలాగే చాలా ఉపయోగాలు కలిగిన ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని క్షేత్రస్థాయిలో కార్యకర్తలు అందరూ తీసుకెళ్లాలని దేశ ప్రజలందరూ మద్దతును కూడాగట్టాలని ప్రజలకు ఉన్న అపోహలను తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు మడుపు శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమోహన్ రెడ్డి, హనుమాన్లు,మండల ప్రధాన కార్యదర్శి కిషన్,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాజా గౌడ్, సీనియర్ నాయకులు గోపాల్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు ఈశ్వర్ గౌడ్,శేఖర్,విష్ణు,కృష్ణ, రాజు,మల్లేష్ వివిధ గ్రామాల బూతు అధ్యక్షులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

**నాగిరెడ్డిపేట్ మార్చి 28 (జనంసాక్షి)**
మండలంలోని రామక్కపల్లి,అచ్చయపల్లి గ్రామాలలో చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఎల్లారెడ్డి డిఎల్పిఓ సురేందర్ శుక్రవారం సందర్శించి పరిశీలించారు. అలాగే ప్రైమరీ స్కూల్,అంగన్వాడి,విలేజ్ పార్కును కూడా పరిశీలించారు. జిపి రికార్డులను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులు వేగవంతం చేయాలని తెలిపారు. విలేజ్ పార్కో ఉన్న మొక్కల సంరక్షణ సక్రమంగా చేపట్టాలని ఎండాకాలం మొక్కలు ఎండిపోకుండా చూసుకోవాలని గ్రామ కార్యదర్శి వెంకటరాములకు సూచించారు. ఎండాకాలం సందర్భంగా గ్రామంలో గ్రామస్తులకు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ప్రైమరీ స్కూల్, అంగన్వాడి స్కూల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటరాములు,ఆర్.డబ్ల్యూ. ఎస్.ఏఈ ఉన్నారు.



## వైర్లు దొంగిలించిన దొంగలు

**ముస్తాబాద్ మార్చి 28 (జనంసాక్షి)**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని వ్యవసాయ బావుల వద్ద సర్వీస్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ,అరుట్ల తిరుపతి అరుట్ల ఎల్లారెడ్డి ,అరుట్ల రాజిరెడ్డి తండ్ర విట్టల్ , రైతుల ఫిర్యాదు మేరకు రంగస్థలంపై పరిశీల పరిశీలించినట్లు ఎస్సై గణేష్ తెలిపారు.

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**చొప్పదండి, మార్చి 28 (జనంసాక్షి ):**
మహిళా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే కార్యాలయంలో మండలానికి చెందిన 81 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు రుణమాఫీ చేశామని, మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించామని ,500 కే సిలిండర్ అందజేస్తున్నామని పేర్కొన్నారు. యువతకు అండగా ఉండాలని ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంతో యువకులు, రుణాలు పొంది సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నవీన్ కుమార్, రెవెన్యూ అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాల్తుమ్మెద సొసైటీ మాజీ చైర్మన్ రామ్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

నాగిరెడ్డిపేట్,మార్చి 28 (జనంసాక్షి)
పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లిం సోదరులకు శుక్రవారం మాల్తుమ్మెద సొసైటీ మాజీ చైర్మన్ రామచంద్రర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో ఉండాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపడుతున్న ముస్లిం సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం ముస్లిం సోదరులకు మాల్తుమ్మెద సొసైటీ మాజీ చైర్మన్ రామచంద్రర్ రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని అల్లా ఆయనను ఆయన కుటుంబసభ్యు లను చల్లగా చూడాలని ముస్లిం సోదరులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, రాజిరెడ్డి, వెంకట్రెడ్డి, హిమాం, మాసియొద్దీన్, గోపాల్, శ్రీరామ్ గౌడ్, షాహిద్ పాషా,భాషుమియా, గులాబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి
# ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**వీణవంక, మార్చి28 (జనంసాక్షి)** :వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలోప్రతి శుక్రవారం అన్నప్ర సాద వితరణను దాతల సహకారంతో చేయుచున్నారు. ఇందులోభాగంగా ఈ శుక్రవారం 6వ వారం నీరటి కిషన్ - కవిత దంపతులు,వారి కూతుర్లు హరిప్రియ, ముస్తాబాద్ మండ లంలోని బృందా గ్రామానికి చెందిన వారు అన్నప్రసాద వితరణ చేసినారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతు ఇక్కడ స్వయంబు వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ చేసి రాత్రి 8 గంటల నుండి 10గంటల వరకు గణేష్ కళాబృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఆలయంలో ప్లాస్టిక్ రహితంగా పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రయత్నం చేస్తూ పేపర్ ప్లేట్లు గాని,ప్లాస్టిక్ గ్లాసులు గాని వాడకుండా మోదుగు ఇస్తార్లలో భోజనం వడ్డిస్తున్నామని తెలియజేశారు.ఈ లాంటి మంచి కార్యక్రమానికి దాతలు సహకరించాలని కోరినారు.అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా భక్తులు పైన ఉండాలని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోనెల పెద్దన్న ముదిరాజ్,కొలిపాక రామస్వామి, రాజోజుల శ్రీనివాస చారి,నల్లవెల్లి భవాని శంకర్,బండారి రవి పటేల్,కాంతల సంపత్ రెడ్డి, గంథం సుమన్,ఆలయ అర్చకులు ముక్తవరపు శ్రీధరాచార్యులు భక్తులు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితుడికి సకాలంలో రక్తం అందజేతా



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28 (జనంసాక్షి)** :కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి అశోక్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఉండడం తో ఆపరేషన్ నిమిత్తమై నిమ్స్ వైద్యశాలలో ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న సుభాష్ మానవతా దృక్పథంతో స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.రక్తదాతకు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త తరపున అభినందనలు తెలియజేశారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక బిజెపి దృష్టి కోణం అంశంపై సమావేశం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28 (జనంసాక్షి)** : భారతీయ జనతాపార్టీ కామారెడ్డి పట్టణ శాఖ ఆద్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక పై బీజేపీ దృష్టి కోణం అంశంపై బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ అధ్యక్షతన కెవిఎస్ గార్డెన్స్ లో శుక్రవారం వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జమిలి ఎన్నికలపై ప్రజలకు ఏలాంటి అపోహాలు అవసరం లేదని నరేంద్ర మోది నాయకత్వంలోని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏ పని చేసినా అది భారత దేశ అభ్యున్నతికి సహకరించేల ఉంటుందని గత 10 ఏళ్లలో కేంద్రంలోని ప్రభుత్వం అనేక విప్లవాత్మక పథకాల ద్వారా భారత్ ను ఆర్థికంగా ఎంతో పురోగతి వైపు తీసుకెళ్లిన విషయం అందరికీ తెలుసని అదే పంథాలో ఒకే దేశం ఒకే ఎన్నిక కావచ్చు, వక్ఫ్ బిల్లు కావచ్చు పార్లమెంట్ స్థానాల పునర్విభజన కావచ్చు ఏది చేసినా అది దేశం మొత్తం ప్రజలకు కుల, మత ప్రాంతాలకు అతీతంగా అందరికీ సమాన న్యాయం జరిగేలా చూడటమే బీజేపీ సిద్ధాంతమని అన్నారు. సగం సగం అవగాహనతో కొంత మంది ప్రజల్లో లేనిపోని అపోహాలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ప్రతి బీజేపీ కార్యకర్త ప్రజల మధ్యలో ఉంటూ అవగాహన కల్పిస్తూ దొంగ నాటకాలు ఆడే వారికి బుద్ధి చెప్పాలని అన్నారు.

# వకీల్‌పల్లి గనిని తనిఖీ చేసిన డీడీఎంఎస్



**యైటింక్లయిన్ కాలనీ(జనంసాక్షి)** : సింగరేణి వకీల్‌పల్లి గనిని డిప్యూటీ డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ మైనింగ్ బానోతు వెంకన్న తనిఖీ చేశారు. శుక్రవారం ఆయన ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో సర్వే మ్యాప్ ద్వారా పని ప్రదేశాలను పరిశీలించారు. బొగ్గు వెలికితీత పనులను కూడా పరిశీలించారు. అనంతరం ఆయన అధికారులతో కలిసి అండర్ గ్రౌండు లోనికి దిగి కంటిన్యూస్ మైనర్, ఎల్‌హెచ్‌డీ పని స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలో రక్షణపై అవగాహన, నైపుణ్యతను పెంపొందించడం కొరకు, రక్షణ నిర్వహణపై ప్రణాళికను తయారు చేయడంపై, సంబంధిత అధికారులకు, సూపర్వైసర్‌లకు శిక్షణను ఏర్పాటు చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట గని ప్రాజెక్ట్ అధికారి ఏ. నెహ్రూ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, గని మేనేజర్ పీ. రవికిరణ్, సర్వేయర్ రహమత్ అలీ ఉన్నారు.

## అగ్నిపత్ ద్వారా ఆర్మీ ఉద్యోగం



**నిజాంసాగర్, మార్చి 28 (జనంసాక్షి)**: కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అగ్నిపత్ ఆర్మీ రిక్రూమెంట్‌లో భాగంగా మల్లూరు గ్రామానికి చెందిన బోనగిరి పార్థు కుమార్ ఆర్మీ ఉద్యోగం సంపాదించాడు. వివరాల ప్రకారం మల్లూరు గ్రామానికి చెందిన బోనగిరి సవిత శ్రీనివాసుల కుమారుడు పార్థు కుమార్ 2024 నుండి శిక్షణ తీసుకున్నాడు తాజాగా విడుదల చేసిన లిస్టులో అగ్నిపత్ ఆర్మీ ఉద్యోగం కు ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు పార్థును అభినందించారు.

# అచ్చంపేట్ సహకార సంఘంలో మహాజన సభ



**నిజాంసాగర్ మార్చి 28 (జనంసాక్షి)** :నిజం సాగర్ మండలంలోని అచ్చంపేట సహకార సంఘంలో అధ్యక్షుడు నరసింహారెడ్డి అధ్యక్షతన మహాజనసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘం కార్యదర్శి సంగమేశ్వర గౌడ్ సంఘం యొక్క జమా ఖర్చులను చదివి వినిపించారు. అనంతరం పలు తీర్మానాలను చేశారు. సంఘం పరిధిలోని ఐదు కొనుగోలు కేంద్రాలను ఐకెపి కేంద్రాల ద్వారా ఈసారి వద్దు కొను గోలు చేస్తున్నట్లు తెలిపారు మాగి లో2 నిజంసాగర్, సుల్తాన్ నగర్, మరపల్లి గ్రామాల్లో ఐదు సెంటర్లలో ఐకెపి ద్వారా కొనుగోలు చేస్తారని తెలిపారు. సహకార సంఘం భవనం శిథిలా వస్థకు చేరడంతో నూతన భావన నిర్మాణం చేపట్టాలని సంఘం సభ్యులు కోరారు. దీనికి స్పందిస్తూ పై అధికారులకు నివేదికలు పంపించామని సీఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాస్, సహకార సంఘం డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మే 20న సింగరేణిలో ఒక రోజు టోకెన్ సమ్మెలో పాల్గొనండి

- ఏప్రిల్ నుంచి నాలుగు లేబర్ కోడ్‌ల అమలును వ్యతిరేకించండి
- వాసిరెడ్డి సీతారామయ్య




**గోదావరిఖని, (జనంసాక్షి)** : కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు మే 20 న దేశవ్యాప్త సమ్మెలో భాగ ంగా సింగరేణిలో కూడా ఒక రోజు టోకెన్ సమ్మెలో పాల్గొని జయ ప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య కార్మిక వర్గాన్ని కోరారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం తమ హక్కులను సాధించేందుకు అనేక పోరాటాలు, సమ్మెలు చేసి 44 కార్మిక చట్టాలను సాదించుకుంటే నేడు కేంద్రం లో ఉన్న బిజెపి ఎన్.డి.ఎ ప్రభుత్వం వాటిని రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి ఏప్రిల్ నుంచి అమలు చేసేందుకు చర్యలు తీసుకుందని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలను రద్దు చేయొద్దని డిమాండ్ చేస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు కలిసి మే 20న దేశవ్యాప్త సమ్మెకు పిలుపు నిచ్చాయని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా సింగరేణిలో కూడా దేశ వ్యాప్త సమ్మె ను విజయవంతం చేయాలని ఆయన కార్మిక వర్గాన్ని కోరారు. దేశానికీ ఆదాయం ఇస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని, దీని వల్ల దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేయొద్దని..సింగరేణిలో నాలుగు కార్మిక కోడ్‌ల రద్దు కు వ్యతిరేకంగా మరియు సింగరేణి సమస్యల పరిష్కారం కోసం, ఓపెన్ కాస్ట్ లలో బొగ్గు తీసే పనిని కాంట్రాక్టు కు ఇవ్వొద్దని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లందు కోయగూడెం ఓసిపి, సత్తుపల్లి ఓసిపిలను ప్రైవేటుకు ఇచ్చిన వాటిని రద్దు చేసి సింగరేణి కి ఇవ్వాలని, తాడిచెర్ల 2, భూపాలపల్లి లోని వెంకటాపూర్ 2 గనులను వేలం లో వేయకుండా సింగరేణి కి ఇవ్వాలని, మణుగూరు ఓసిపి 2ను ఎక్స్టెన్షన్ చేయాలని, గోలేటి వన్, మాదారం వన్ గనులను ప్రారంభించాలని, సింగరేణి యాజమాన్యం స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన కార్మికుల డిమాండ్ లను వెంటనే అమలు చేయాలని తదితర హక్కుల కోసం గుర్తింపు సంఘం ఏఐటియుసితో పాటు అన్ని కార్మిక సంఘాలు కలిసి యాజమాన్యంకు సమ్మె నోటీసు త్వరలో అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణి లో జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, నాయకులు రంగు శ్రీను, ఎస్ వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, దొంత సాయన్న, సయ్యద్ సోహెల్, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, పొన్నాల వెంకటయ్య, దాసరి శ్రీనివాస్, రెడ్డి వెంకట స్వామి పాల్గొన్నారు.

# దిగిపోయిన సింగరేణి మాజీ కార్మికుల మొర ఆలకించండి

**గోదావరిఖని, (జనంసాక్షి)** : పెరిగిన కొత్త పెన్షన్ సెటిల్మెంట్ లిస్టు గోదావరిఖని సి,ఎం.పి.ఎఫ్ అధికారులు విడుదల చేసినను డబ్బులు మాత్రం మాజీ కార్మికుల బ్యాంకు ఖాతాల్లో వెయ్యలేదు .విషయాలు తేలుసుకోవడం కోసం వారు పని చేసిన గనులు,డిపార్టుమెంటుల దగ్గరకు వెళ్ళితే అధికారులు సరిగా సమాధానం చెప్పడం లేదని తమను పట్టించుకోవడం లేదని,మాజీ కార్మికులు ఆవేదనతో ఉన్నారు . మాజీ కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారు.. 1, జూలై, 2021 నుంచి ఆగస్టు, 2023 మధ్య 11వ వేతన ఒప్పందం పరిధి లో రిటైర్డ్ అయిన కార్మికులు దాదాపు 4 వేలకు పైగా ఉన్నారు. ఇందులో కొంత మంది వారి పెన్షన్ సంబంధించినఅన్ని కాగితాలను గోదావరిఖని సీఎంపి.ఎఫ్,కార్యాలయ నిబంధనల మేరకు అన్ని డాక్యుమెంట్లను, అలాగే మాజీ కార్మికుడు అతని భార్య కలిసి దిగిన ఫోటోలను వారు పని చేసిన చోట అప్పగించారు సంబంధిత అధికారులు వాటిని గోదావరిఖని సీఎంపిఎఫ్ కార్యాలయానికి పంపించి తమ పని అయిపోయిందని చేతులు దులుపుకున్నారు. గోదావరిఖని సీఎంపీఎఫ్ ఆఫీస్ వారే సెటిల్మెంట్ చేస్తారని చూస్తున్నారు .అసలు సెటిల్మెంట్ ఆలస్యంకు కారణం తెలియుటలేదు , సెటిల్మెంట్ చేయవలసిన బాధ్యత వారిదే అనే విషయాన్ని అధికారులు మర్చిపోతున్నారు, తమకేమి సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారు .అయితే గోదావరిఖని పరిధిలో 11వ వేతన ఒప్పందానికి సంబంధించి 1629 మంది రిటైర్మెంట్ కార్మికుల రివైజ్డ్ పెన్షన్ సెటిల్మెంట్ చేశారు. పెరిగిన పెరిగిన కొత్త పెన్షన్, వాటి బకాయిల డబ్బులు ఇంత వారు రిటైర్మెంట్ కార్మికుల బ్యాంకు ఖాతాలో ఎందుకు జమ చేయలేదు. ఏప్రిల్ నెలలో వాటిని రిటైర్మెంట్ కార్మికుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని మాజీ కార్మికులు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. సెటిల్మెంట్ అయిన వారి లిస్టులో ఉన్న పేర్లను గని, డిపార్ట్మెంట్ల నోటీస్ బోర్డ్‌ల వద్ద అంటించాలి. ఆ విధంగా నైనా రిటైర్మెంట్ కార్మికులు తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఆర్థిక బాధల నుంచి ఉపశమనం కల్పించి మాజీ కార్మికులు,వారి కుటుంబాలు సంతోషంగా ఉండటానికి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సార్ చొరవ తీసుకోవాలని కోరుతున్నారు పదవ వేజ్ బోర్డ్‌కు ముందు రిటైర్డ్ కార్మికులకు సంబంధించిన కొంతమందికి పాత పెన్షన్ పే మెంట్ ఆర్డర్‌లలో భార్య పుట్టిన తేదీకి ,ఆధార్ కార్డ్‌లలో ఉన్న పుట్టిన తేదీకి పొంతన కుదురుట లేదు అలాగే పాత పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలో ఒక నంబర్ ,రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్‌లో ఒక నంబర్ ఉండటం వలన విశ్రాంత కార్మికులు అయోమయ స్థితిలో ఉన్నారు. వచ్చే నవంబర్ మాసంలో జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్‌లో ఏ నంబర్ పొందుపర్చాలో తెలియుట లేదని తల పట్టుకొని కూర్చున్నారు. తప్పులు తడకలతో కూడిన రివైజడ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ వలన దురదృష్టవశాత్తు మాజీ కార్మికుడు మరణిస్తే అతని భార్య కు రావాలసిన ఫ్యామిలి పెన్షన్ పొందుటకు నానా అవస్థలు పడే అవకాశం ఉంది.కావున పాత మాజీ కార్మికులకు రావలసిన కొత్త పెన్షన్ పేమెంట్ ఆర్డర్ లలో పొరబాట్లు సరి దిద్ది త్వరగా ఇవ్వాలని విన్నవించుకుంటున్నారు.

# వెంక్రటావుపల్లి గ్రామాన్ని కార్పోరేషన్‌లో విలీన ప్రక్రియ నిలిపివేయాలి

◆ గ్రామశాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బూడిద సమ్మయ్య



**యైటీంక్లయిన్ కాలనీ మార్చి 28 (జనంసాక్షి) :** రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామాన్ని రామగుండం కార్పోరేషన్‌లో విలీన ప్రక్రియ నిలిపివేయాలని గ్రామశాఖ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బూడిద సమ్మయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామ పంచాయతీనీ కార్పొరేషన్‌లో విలీనంపై అసెంబ్లీలో మంత్రి దుద్దిల్లా శ్రీధరబాబు ప్రస్తావన చేయడం జరిగిందని, ఈ విలీనంపై అసలు అసెంబ్లీలో ప్రస్తావనే అవసరం లేదు, కానీ అసెంబ్లీలో మంత్రి మాట్లాడడం విడూరంగా ఉందని, ప్రజాభిప్రాయం లేకుండానే ఏకపక్ష నిర్ణయంతో అసెంబ్లీలో ప్రస్తావన తీసుకొచ్చిన మంత్రి 2014 అసెంబ్లీ ఎలక్షన్లో వెంకట్రావుపల్లి గ్రామాన్ని మేము అధికారంలోకి వచ్చిన రోజున మీ ఊరుని షిఫ్ట్, చేపిస్తామని మాట ఇచ్చినారని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. గ్రామంలో కనీస అవసరాలు లేక దుమ్ము, ధూళి వల్ల అనారోగ్య బాధితులు ఎందరో ఉన్నారని, వరదలు వచ్చినపుడు క్రింది స్థాయి ఇండ్లు మునిగి పోవడం జరిగిందని, తక్షణ సాయం క్రింద సిం గరేణి వారు సహాయం చేయడం జరిగిందని, కానీ ఊరుని షిఫ్ట్ చేయాలనీ గత ప్రభుత్వంలో ప్రజభిప్రాయ సేకరణ చేయడం జరిగిందన్నారు. ఊరుని షిఫ్ట్ చేయకుండా విలీనం చేయడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వంలో శాసన సభ్యులైన పుట్ట మధుకర్ అప్పుడు విలీనన్ని అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. కానీ ఇప్పుడు అధికార కాంగ్రెస్ గ్రామాన్ని కార్పొరేషన్‌లో విలీనం చేసి ఒక సామాన్యుడు బ్రతికే పరిస్థితి లేకుండా చేయడం జరిగిందని, ఇప్పటికైనా గ్రామాన్ని విలీన ప్రక్రియ ఆపివేయాలని ఐటీ శాఖా మంత్రిని కోరుతున్నామన్నారు. విలీన ప్రక్రియ ఆపకపోతె గ్రామ ప్ర జలంతా ఏకమై ఎటువంటి కార్యక్రమాలనై చేపడుతామన్నారు.

# సేవ చేయాలనే ఆలోచన చాలా గొప్పది

◆ ఉచిత వైద్యం అందించడం అభినందనీయం ◆ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**యైటీంక్లయిన్ కాలనీ మార్చి 28 (జనంసాక్షి) :** పేద బడుగు, బలహీనవర్గాల ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన రావడం చాలా గొప్ప విషయమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం రామగుండం కార్పోరేషన్ పరిధిలోని యైటింక్లయిన్ కాలని, హనుమాన్‌నగర్‌లోని జనతా గ్యారేజీ కార్యాలయంలో 40వ డివిజన్ మాజీ కార్పోరేటర్ కొండ్ర మాధవిస్టాలిన్‌గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి వైద్యబృందంచే గుండెపోటుకు సంబంధించిన వ్యాధులపై ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో గుండెపోటు అనే సర్వ సాధారణమైందని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అయితే గుండెపోటుపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఈ క్రమంలో వైద్యసాయం అందించేలా ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పేద ప్రజలకు గుండెపోటుపై అవగాహన కల్పించడంతోపాటు వారికి ఉచిత పరీక్షలు చేయించాలనే ఆలోచన గొప్పదన్నారు. గుండెపోటుకు సంబంధించిన వ్యాధులపై ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఉచిత వైద్య శిభిరంలో వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యవంతమైన జీవతం గడుపాలని ఆయన ఆకాంక్షించారు. వైద్య శిభిరంలో పాల్గొని పేదలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్య బృందానికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆనంతరం ఆయన ఉచిత వైద్య శిభిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోడం ప్రవీణ్. మూకిరి రాజు, గుడెల్లి రాంచందర్, మారెపల్లి శ్రీను. తాళ్ళ నరేందర్, పాషా. శ్రావణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మే 13న పాలిసేట్ ఎగ్జామ్

◆ అధికార ప్రతినిధి కిరణ్ బాబు

**గోదావరిఖని,(జనంసాక్షి) :** సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ ఆదేశాల మేరకు సింగరేణి పాలిటెక్నిక్ సాంకేతిక విద్యా కళాశాలలో సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాల శ్రీరాంపూర్‌లో ఐదు విభాగాలలో అనగా మైనింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, మెకానికల్ ఇంజనీరింగ్‌లలో ప్రవేశాల కొరకు సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ ఆద్వర్యంలో ఎస్ ఎస్ సీ విద్యార్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్ష కొరకు తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (టీఎస్‌బీటీఈటీ )పాలిటెక్నిక్ నోటిఫికేషన్-2025 జారీ చేయడం జరిగింది. ఇంజనీరింగ్, ఇతర విభాగాల్లో పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులలో విద్యనభ్యసించాలంటే ఎస్ ఎస్‌సి తర్వాత విద్యార్థులు పాలిసెట్ రాయవలసి ఉంటుంది. నోటిఫికేషన్ ప్రకారం పాలిసెట్ దరఖాస్తు 19 మార్చి 2025 నుండి 19 ఏప్రిల్ 2025 వరకు చేసుకోవచ్చును. పాలీసెట్ పరీక్ష 13-5-2025న నిర్వహించడం జరుగుతుంది. పరీక్షఫలితాలు జూన్‌లో ప్రకటిస్తారు. పాలిటెక్నిక్ కాలేజీలలో డిప్లమా కోర్సులలో విద్యనభ్యసిం చుటకు ఈ ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించవలసి ఉంటుంది. పాలిటెక్నిక్ డిప్లమా ద్వారా మంచి నైపుణ్యత సాధించవచ్చు. మూడు సంవత్సరాల డిప్లమా పూర్తి చేసిన తర్వాత ఉద్యోగ అవకాశాలు ఉంటాయి, సొంతగా ఏదైనా పరిశ్రమ పెట్టుకోవచ్చు. ఇంజనీరింగ్ గ్రా డ్యుయేషన్ (బీ.టెక్) లాటరల్ ఎంట్రీ ద్వారా ఈసెట్ ప్రవేశ పరీక్ష రాసి నేరుగా బీటెక్ రెండవ సంవత్సరంలో ప్రవేశం పొందవచ్చు. ఇంటర్మీడియట్ ద్వారా ఎంసెట్ పరీక్ష రాసి యూనివర్సిటీ కాలేజీలలో మంచి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు సాధించడం ఉన్న పోటీ కన్నా పాలిటెక్నిక్ పూర్తి చేసి ఈసెట్ ప్రవేశ పరీక్ష ద్వారా మంచి కాలేజీలలో బీ. టెక్‌లో సీటు సాధించడం సులభం. ఈ యొక్క ప్రయోజనాలన్నీ దృష్టిలో ఉంచుకొని సింగరేణి పాఠశాలలో ఈ సంవత్సరం ఎస్ ఎస్ సి పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులు సింగరేణి ఉద్యోగుల పిల్లలు మరియు ఇతర పాఠశాలలో SSC పూర్తి చేసు కోబోతున్న విద్యార్థులు ఈ పాలీసెట్-2025 ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకొని పరీక్ష కోసం సన్నద్ధమై మంచి ర్యాంకు లేదా ఉత్తీర్ణత సాధించి డిప్లమా కోర్సులు చేయాలి. సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాల శ్రీరాంపూర్‌లో ఐదు విభాగాలలో అనగా మైనింగ్, ఎలక్ట్రాని క్స్ అండ్ ఎలక్ట్రికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్‌లలో కోర్సులు నిర్వహించబడుతున్నాయి. పాలీసెట్‌ల ద్వారా ప్రవేశం లభిస్తుంది. 50శాతం సీట్లు ఓపెన్‌గా ఎవరైనా ప్రవేశం పొందవచ్చు, 50శాతం సీట్లు సింగరేణి ఉద్యోగుల పిల్లల కోసం కేటాయించబడతాయి. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని ఆర్జీ.1 జి.యం. లలిత్ కుమార్, ఎడ్యుకేషనల్ సెక్రటరీ గుండా శ్రీనివాస్, పాటశాల కరస్పాండెంటు కిరణ్ బాబు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ కుట్రలకు నిరసన

# ముస్లీంలు నల్లబ్యాడ్జీలతో నిరసన



**యైటీంక్లయిన్ కాలనీ మార్చి 28 (జనంసాక్షి):** కేంద్ర బీజేపీ ప్రభుత్వం వాక్ఫ్ సవరణ బిల్లు ద్వారా మసీదులు, మదర్శాలు, ఈద్గాలు, దర్గాలు, స్మశాన వాటికలను లాక్కునే ప్రయత్నం చేసే కుట్రలకు నిరసగా శుక్రవారం జామా మసీదు వద్ద ముస్లీంలు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.వాక్ఫ్ సవరణ బిల్లు 2025 ఒక హెయమైన కుట్రయని, దీనిలో స్పష్టమైన లక్ష్యం ముస్లింల మసీదులు, ఈద్గాలు మదర్సాలు, దర్గాలు, మఠాలు, స్మశాన వాటికలు, ధార్మిక సంస్థలను దూరం చేయటం ఈ బిల్లును ఆమోదం చేశారని తెలిపారు. దీనికిగాను లక్షాలాధి మసీదులు, ఈద్గాలు, మదర్సాలు, స్మశాన వాటికలు బలవంతంగా లాక్కునే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేసే కుట్ర దీనిని తిప్పికొట్టుటకై ముస్లిం పర్సనల్‌లా బోర్డ్ ఇచ్చిన పిలుపుమేరకు రంజాన్ మాస చివరి రోజు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపటం జరిగిందన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం వాక్ఫ్ సవరణ బిల్లును వెంటనే మానుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మసీద్ అధ్యక్షులు మొహమ్మద్ అయాజుద్దీన్, మస్జీద్ ఇమామ్ రఫీక్ అహ్మద్, ఖాజీ అబ్దుల్ వహాబ్, అక్రమోద్దీన్, అలీ బేగ్, గౌసోద్దీన్, సాదిక్ పాషా, ఫహీం, అంజాద్ పాషా, మునీరుద్దీన్, మసూద్ ఖాన్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మిదేవుని వేడుకలు



**రామగుండం, (జనంసాక్షి) :** గిరిజన తెగకు చెందిన అంతర్గాం మండలంలోని పెద్దంపేట గ్రామానికి చెందిన మన్నెవార్ కులస్తుల ఆరాధ్య దైవమైన. లక్ష్మి దేవుని వేడుకలు గత వారం రోజులుగా గణంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా ఉగాది పర్వదినానికి వారం రోజుల ముందు నుండి నిత్యం ప్రత్యేక పూజలు చేస్తారు. ఇందులో భాగంగా వారం రోజుల పాటు గ్రామంలోని ప్రతి ఇంటికి డప్పు చెప్పుళ్లతో వెళ్లి పూజలు అందుకుని గ్రామస్తులను దీవించటం ఆనవాయితీ. గ్రామస్తులు సైతం తమ ఇంటి లక్ష్మి దేవునిగా బావించి స్వాగతిస్తారు. ఉగాది రోజుతో ఈ వేడుకలు ముగుస్తాయి. ఈ వేడుకలలో గ్రామంలోని ఆదివాసీ మన్నెవార్ కులస్తులు పాల్గొన్నారు.

# యువత అభివృద్ధి కోసమే కాంగ్రెస్ సంకల్పం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 28 (జనంసాక్షి) :** రాష్ట్రంలో యువతను మెరుగుపరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత పూర్తిగా సద్యోగం చేసుకోవాలని కామారెడ్డి మాజీ కాంగ్రెస్ పార్టీ యూత్ జాయింట్ సెక్రటరీ అజ్జు భాయ్ పేర్కొన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందించేందుకు కృషి చేస్తుందని ముఖ్యంగా స్వయం ఉపాధికి అవసరమైన మార్గదర్శకాలు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు.,యువతకు శిక్షణ లోన్ సౌకర్యాలు స్టార్టప్ మద్దతుతో అగ్రగామిగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్ని రంగాల వారు అభినందించాలని సూచించారు. అదేవిధంగా కామారెడ్డి ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ గారి నాయకత్వంలో నియోజకవర్గ యువత అభివృద్ధి చెందేందుకు విస్తృతంగా చర్యలు చేపడుతున్నామని ఆయన వివరించారు. ప్రతి యువకుడికి ఉపాధి అవకాశాలు అందేలా ప్రభుత్వ పథకాలను పూర్తిగా అందిపుచ్చుకునేలా అవగాహన కల్పించేందుకు యువ కాంగ్రెస్ శ్రేణులు పనిచేస్తున్నాయని అన్నారు. రాజీవ్ యువ వికాసం ద్వారా యువత ఆర్థికంగా స్థిరపడే అవకాశం ఉంది కేవలం ఉద్యోగాల కోసమే కాకుండా స్వయం ఉపాధిని కూడా లక్ష్యంగా చేసుకొని ముందుకు వెళ్లాలని అజ్జుభాయ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో యువతకు అనుకూలంగా అనేక మార్పులు వస్తున్నాయని కొత్తగా ఏర్పాటు అయిన పథకాలను యువత వినియోగించుకుని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ కామారెడ్డి

# ఆధ్వర్యంలో పశువైద్యశిబిరం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28 (జనంసాక్షి) :** ఇస్రోజివాడి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కామారెడ్డి వారి తరఫున శుక్రవారం పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామంలో గల పశువులకి వైద్యులు రవికిరణ్, అనిల్ రెడ్డి మరియు గోపాలమిత్రాలు కలిసి చికిత్యా నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు వారి యొక్క పశువులకు చికిత్స జరిపించుకొని వ్యవసాయ మార్కెట్ కమిటీ కామారెడ్డి వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ధర్మగొని లక్ష్మీరాజాగౌడ్,, వైస్ చైర్మన్ మినుకూరి బ్రహ్మానందరెడ్డి, డైరెక్టర్లు సుదర్శన్ రావు, వలిప్శెట్టి లక్ష్మీరాజామ్, దోమకొండ శ్రీనివాస్, మక్బుల్, రాజలింగం, గ్రేడ్ 3 సెక్రటరీ దర్శింగ్ , మార్కెట్ కమిటీ సిబ్బంది పశువైద్యాధికారులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ విత్రుతస్థాయి సమావేశం

- ముఖ్యఅతిథిగా జిల్లా కో ఆర్డినేటర్ అవిస్



**గంభీరావుపేట మార్చి 28 (జనంసాక్షి):** మండల కేంద్రంలో ని దత్త సాయి ఫంక్షన్ హాల్లో, మండల అధ్యక్షుడు, హమీద్ ఆధ్వర్యంలో విత్రుతస్థాయి సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కోఆర్డినేటర్ అవిస్, మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలకు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో పథకాలతో ముందుకు సాగుతున్నాడని, ఏఐసీసి పి సీసీ ,ఆదేశాల మేరకు, మండల స్థాయి నుండి గ్రామస్థాయి వరకు, పాదయాత్రలో నిర్వహించాలని పార్టీ ఆదేశించిందని దాని మేరకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. హమీద్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం అసెంబ్లీలో రిజర్వేషన్ ఆమోదించినందుకు ఎంతో రుణపడి ఉన్నారని, మరియు జై భీమ్ జై సమ్మిదాన్, సబాను ఉపకులాలకు 9 శాతం రిజర్వేషన్ ఇచ్చినందుకుగాను రేవంత్ రెడ్డి చరిత్రక రకమైన నిర్ణయం తీసుకున్నాడని, మరియు ప్రభుత్వం తీసుకున్నటువంటి ఆరు గ్యారెంటీలు మాట ఇచ్చిన ప్రకారం నిలబెట్టుకున్నాడని, మహిళలకు ఫ్రీ బస్సు గానీ, ఉచిత గ్యాస్, రుణమాఫీ, రైతు భరోసా, ఆత్మీయ భరోసా మాట ఇచ్చిన ప్రకారం ఒకే టైంలో రుణమాఫీ చేసినందుకు ప్రజలందరూ రుణపడి ఉంటారని, బిజెపి, బి ఆర్ ఎస్ చెప్పుడు మాటలు, నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ మరిన్ని పథకాలతో ప్రజలకు చేరువవుతుందని చెప్పారు, అంతేకాకుండా గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ బలపడేందుకు అందరూ కృషి చేయాలని చెప్పారు, రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు పరుశ హనుమాన్లు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయాలు దేశంలోనే చరిత్రకామైన నిర్ణయం అని చెప్పారు. పార్టీ బలోపేతానికి అందరూ కష్టపడి పనిచేయాలని , కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఫలితం దక్కుతుందని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టినటువంటి పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సమావేశంలో మాట్లాడారు, ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఏఎంసి డైరెక్టర్లు జిల్లా ఉపాధ్యక్షులు కమిరిశెట్టి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రాంచెంద్రారెడ్డి జిల్లా నాయకులు తిరుపతి గౌడ్,బీసీ అధికార ప్రతినిధి పర్శహన్మండ్లు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పంతం సురేష్ , పాక్స్ డైరెక్టర్ రాగుల అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసి పర్శరాములు మాజీ సర్పంచులు అక్క పెల్లి బాలయ్య, భూమరాజం, మండల యువజన అధ్యక్షులు గంగి స్వామి దేశెట్టి రాజశేఖర్, శనిగరపు శంకర్, అన్ని గ్రామాల శాఖ అధ్యక్షులు ఉపాధ్యక్షులు ఏఎంసీ డైరెక్టర్లు ఇన్చార్జిలు వివిధ హోదాలలో ఉన్న కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు మరియు అన్ని గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒక ఎన్నికపై మహిళలతో సమావేశం

- మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 28 (జనంసాక్షి) :** ఒకే దేశం ఒకే ఎన్నిక సమావేశాన్ని శుక్రవారం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ ఆధ్వర్యంలో వేములవాడలోని ఫంక్షన్ హాల్ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి నాయకురాలు డాక్టర్ చెన్నమనేని దీప పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక దేశం ఒక ఎన్నిక ఈ రకమైన ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల ఖర్చుని భారీ మొత్తంలో తగ్గించుకోవచ్చన్నారు. దేశవ్యాప్తంగా తరచుగా ఎన్నికలు రావడం ఎలక్షన్ కోడ్ లు వల్ల పాలనలో సమస్యలు వస్తాయనీ, ప్రభుత్వ ఉద్యోగులైన టీచర్లు, పోలీసులు అనేక శాఖలో పనిచేసే అధికారులను ఈ ఎన్నికలకు కేటాయించడం వల్ల వారి వారి విధులకు ఆటంకాలు కలిగి సామాన్య ప్రజలకి ఇబ్బంది కలుగుతుందన్నారు. తరచుగా ఎన్నికలు నిర్వహిస్తే దేశా ఆర్థిక వ్యవస్థపై భారం పడుతుందన్నారు.ఒక దేశం ఒక ఎన్నిక కు అందరూ సహకరించి ముందుకు తీసుకెళ్లాలన్నారు.మహిళలకి అసెంబ్లీ, పార్లమెంటులలో 33 శాతం రిజర్వేషలను కేటాయించడం ఆనందదాయకమన్నారు. ఇప్పటికే స్థానిక సంస్థల్లో 50 శాతం మహిళలకి రిజర్వేషన్ ఉందని ఇట్టి అవకాశాన్ని మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని ముందుకొచ్చి ఎన్నికల్లో పాల్గొనాలని ఆమె కోరారు.మహిళల సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. వీటిలో ప్రధాన మంత్రి మాతృ వందన యోజన, బేటీ బచావో బేటీ పఢావో, మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్,సుకన్య సమృద్ధి యోజన,మహిళలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ఈ పథకలు ఉపయోగపడుతాయన్నారు. ఆనంతరం జిల్లా మహిళా మోర్చా మండల అధ్యక్షులని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ మండల మాజి ఎంపిటిసి బుర్ర లహరిక శేఖర్, చందుర్తి మండల మాజి సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్,అన్ని మండలాల మాజి సర్పంచులు,మాజి ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, మహిళలు,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు ఫార్మర్ ఐడిని ఏర్పాటు



**ముస్తాబాద్ మార్చి 28 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలం చికోడు మోహిని కుంట రైతు వేదిక గ్రామపంచాయతీలో ఫార్మర్ రిజిస్టర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు తోపాటు వ్యవసాయ కమిషనర్ నుంచి ఏడిఏ రత్నాకర్ ఏవో రెబల్సన్ టెక్నికల్ ఆఫీసర్ చిరంజీవి ఏఈఓ నరేష్ పాల్గొన్నారు.ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 14 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్ని) కేటాయించాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుంది.భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్మించబడుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడి ని కేటాయించడం జరుగుతుంది.ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదు. కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది.కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుంది. పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది.రాష్ట్ర ప్రభుత్వ సంబంధిచిన పథకాలు అయిన రైతు భరోసా రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదు.రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడి) పొందుటకు మీ ఆధార్ మరియు భూ యాజమాన్య పాస్ పుస్తకము ఆధార్కు లింక్ చేయబడిన మొబైల్ నెంబరు తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

# ఒంటి పూట బడులు పిల్లలకు కష్ట కాలంగా మారినాయి

- బస్టాండ్‌లో ప్రయాణికులు నానా అవస్థలు



**గంభీరావుపేట మార్చి 28 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలో ఉన్నటువంటి, చిన్నపిల్లలకు ఒంటి పూట బడులు కష్టకాలంగా మారాయి, అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు, మిట్ట ఎండాకాలం నీడ లేక, పాఠశాల ప్రాంతంలో, ఒకపక్క లైబ్రరీ మరొకపక్క, స్కిన్ డెవలప్మెంట్ రూమ్ లు ఉన్నాయి, కానీ నిలుచుకునేందుకు నీడ లేక పిల్లలు నాన్న అవస్థలు పడుతున్నారని, తల్లిదండ్రులు, పాఠశాల ముగిశాక, కొంచెం నీడ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు, మరియు మధ్యాహ్నం అయ్యే సరికి, మండలంలోని బస్ స్టాప్ పరిస్థితి, ఇలాగే ఉంది, బస్ స్టాప్ లేక నిలుచునేందుకు బస్టాండు లేక నానా అవస్థలు పడుతున్నారని ప్రయాణికులు, వాపోతున్నారు, చుట్టుపక్కల షాపులు మాత్రమే ఉన్నవి, నిలిచినందుకు కూర్చునేందుకు మధ్యాహ్నం స్థలం లేక ఎండలోనే ఉండే పరిస్థితి నెలకొన్నదని ప్రయాణికులు నానా ఇబ్బంది పడుతున్నారని, కొంచెం నీడను ఏర్పాటు చేయాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నగరంలో పార్కులు పట్టణ ప్రకృతి వనాలతో పచ్చగా ఉండాలి

- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమిషనర్ అరుణ శ్రీ



**గోదావరిఖని, (జనంసాక్షి) :** నగరంలోని పార్కులు, పట్టణ ప్రకృతి వనాలలో పచ్చదనం పునరుద్దరించడానికి చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రామగుండం నగరంలోని ఇందిరమ్మ కాలనీ , దుర్గా నగర్ , గౌతమి నగర్ లలోని పార్కులు , పట్టణ ప్రకృతి వనాలు , మియావాకి ఉద్యానవనాన్ని పరిశీలించారు. రామగుండం నగర పాలక సంస్థ గ్రీన్ బడ్జెట్ నిధులను సద్వినియోగం చేసుకొని నగరంలో పచ్చదనం పెంపొందించడానికి , పార్కుల నిర్వహణ పనులు అప్పగించడానికి త్వరితగతిన అంచనాలు రూపొందించి సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే నగరంలో నల్లాల ద్వారా రక్షిత మంచి నీరు ప్రతిరోజూ సరఫరా చేసే ప్రయత్నాల్లో భాగంగా భీముని పట్నం, ఎన్‌టిపిసి ప్రాంతంలో జరుగుతున్న ట్రయల్ రన్ పరిశీలించారు. భీముని పట్నం తో పాటు హెలిపాడ్ ట్యాంక్ , న్యూ మారెడుపాక , ఎల్కలపల్లి గేట్ ట్యాంక్‌ల పరిధిలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు అదనపు కలెక్టర్ కు తెలిపారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, డిఇ షాభాజ్, ఎఇ తేజస్విని తదితరులు ఉన్నారు.

# సీసీ రోడ్ల నిర్మాణం పరిశీలన



**నిజంసాగర్, మార్చి 28 (జనంసాక్షి) :** నిజంసాగర్ మండలంలో అన్ని గ్రామాల్లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మండల కేంద్రాలతో పాటు మారుమూల గ్రామాల అభివృద్ధికై పెద్దపీట ఎస్తు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలోని బంజపల్లి ప్రభుత్వ పాఠశాల నుండి ఈద్గా ప్రార్థన స్థలం వరకు నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్డు ను నాణ్యతతో నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడి వామన్ రావు, ఎంపీడీవో గంగాధర్, ఏపీవో శివకుమార్, రాము రథౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులను అప్డేట్‌గా ఉంచాలి



**పిట్లం,(జనంసాక్షి) :** మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం కామారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి మురళి పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులను ఎప్పటికపుడు అప్డేట్‌గా ఉంచాలని,వేసవి వేసవి దృష్ట్యా త్రాగునీరుకు ఇబ్బందులు లేకుండా చూడాలని,పరిశుభ్రత,మురికి కాలువల శుభ్రతపై తగు సూచనలు చేశారు.వంద శాతం ఆస్తి పన్నులు వసూలు చేయాలి అని అన్నారు.వీరి వెంట పంచాయతీ కార్యదర్శి బలరాం,సిబ్బంది ఉన్నారు.

# రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

◆ జనగామ శివాలయం అభివృద్ధికి 6 కోట్ల నిధులు ఇవ్వాలి ◆ సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన ఎంఎల్ఏ మక్కన్ సింగ్



**గోదావరిఖని, (జనంసాక్షి) :** సీఎం రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబుతో కలిసి వినతి పత్రం రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఇచ్చారు.రామగుండం ప్రజల చిరకాల కోరిక పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, తద్వారా ఇక్కడ ఉపాధి అవకాశాలు వస్తాయని శాసనసభ్యులు ఠాకూర్ మక్కాన్ సింగ్ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు.ఈ విషయం తో పాటు పలు సమస్యలపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో సీఎం రేవంత్ రెడ్డిని హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో ప్రకటించిన మాదిరిగా రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేయాలని వినతిలో మంత్రి తో కలిసి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కోరారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా జెన్కో , ట్రాన్స్ కోలో పనిచేస్తున్న ఆర్టిజెన్సును గుర్తించాలని కోరారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజెన్సును రెగ్యులరైజ్ చేయాలని పేర్కొన్నారు. గోదావరిఖని పట్టణ శివారు గోదావరి నది పక్కనే జనగామ గ్రామంలో వెలసిన సుప్రసిద్ధ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఆరు కోట్ల నిధులు మంజూరు చేయాలన్నారు.ప్రాముఖ్యతను సంతరించుకున్న జనగామ శివాలయానికి విధులు కేటాయిస్తే అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధానంగా సింగరేణి వ్యాప్తంగా 6 జిల్లాలలో పెండింగ్‌లో ఉన్న డిపెండెంట్ మారుపేర్ల బాధితులకు సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.సింగరేణి వ్యాప్తంగా విజిలెన్స్ ఎంక్వయిరీ పేరుతో వీరు మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే వీరికి సంస్థలో అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించారు. అదేవిధంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మంత్రి శ్రీధర్ బాబుతో వెళ్ళి కలిశారు.

# విజయవంతంగా రెండు మోటార్ యూనియన్ల విలీన సభ




**గోదావరిఖని, (జనంసాక్షి) :** తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ మరియు తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు అనుబంధం రాష్ట్ర స్థాయి విలీన సభ శుక్రవారం ఇల్లందులో పెన్షనర్ల భవన్‌లో జరిగింది.జెండా ఆవిష్కరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం రెండు మోటార్ యూనియన్ల రాష్ట్ర అధ్యక్షులు ఏపూరి వీరభద్రం, తోడేటి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన సభలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఐ.కృష్ణ, ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో 12కోట్ల మంది మోటార్ కార్మికులు పనిచేస్తున్నారని వీరికి చట్టబద్ధ హక్కులు,సౌకర్యాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో ఆటో,మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేసినప్పటికీ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదని విమర్శించారు.ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆటో కార్మికులకు సంవత్సరానికి 12వేల రూపాయలు తక్షణం చెల్లించాలని,నిరుపేద ఆటో మోటార్ కార్మికులకు ఇందిరమ్మ పథకం కింద డబుల్ బెడ్ రూములు కేటాయించాలని డిమాండ్ చేశారు. 2013లో చీలిన మోటార్ యూనియన్లు ఈరోజు నుండి ఒకే యూనియన్‌గా ఏర్పడుతుందని అన్నారు.మోటార్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో అనేక పోరాటలు చేయవలసిన అవసరం ఆసన్నమైందని వారన్నారు. ఈ సభలో తెలంగాణ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.రాసుద్దీన్,తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఈ.నరేష్,ఐ ఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి తదితరులు ప్రసంగించారు.సభ ప్రారంభంలో అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈకార్యక్రమంలో మోటార్ యూనియన్ల రాష్ట్ర నాయకులు ఎం.మల్లికార్జునరావు, డి.మోహన్ రావు, ఎల్.మారుతి రావు, పోలెబోయిన కిరణ్,కోరం మంగ్లు,రామ్ సింగ్, రామిరెడ్డి, రవి,ఇక్కిరి సిద్ధులు,యనగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘనంగా సన్మానం

◆ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్

**గోదావరిఖని, (జనంసాక్షి) :**రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ సిహేచ్. చక్రపాణి, ఏఎస్ఐ రవీందర్ రావు -1659, జి. రవీందర్ కుమార్ -1850, ఏఆర్ ఎస్ఐలు కె. రాజయ్య, అహ్మద్ ఆలీ బేగ్, హెడ్ కానిస్టేబుల్ ఏ. రమేష్ -2389 లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా



ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, సూపరిడెంట్స్ మనోజ్ కుమార్, సంధ్య, ఆర్ఎస్ఐ కు రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నవారా రైస్‌కు తృతీయ అవార్డు



**కమ్మర్పల్లి28మార్చి(జనంసాక్షి) :**తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరంగల్ లో ఈ నెల 25, 26,27 తేదీలో నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి రైతు ఉత్పత్తిదారుల వ్యవసాయ ప్రదర్శనలో కమ్మర్పల్లి మండలంలోని హాసకొత్తూర్ గ్రామానికి చెందిన వేములవాడ రాజన్న ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ పాల్గొని సంస్థ రైతుల ద్వారా ప్రకృతి వ్యవసాయంతో పండించినటువంటి పంటలు అక్కడ ప్రదర్శించడంతో నవారా రైస్ కి గాను తృతీయ అవార్డును కలెక్టర్ సత్య శారద చేతుల మీదుగా రైతు తెడ్డు రాజన్న కీ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత తెడ్డు రాజన్న మాట్లాడుతూ నవారా రైసులో అధిక పోషకాలు కలిగి ఉండి షుగర్ వ్యాధినీ తగ్గించడానికి పనిచేస్తుంది అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రతి రైతు చేసే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు.

## ఉగాది రంజాన్ పండగలను శాంతియుతంగా జరుపుకోవాలి



**నాగిరెడ్డిపేట్,మార్చి 28 (జనంసాక్షి) :** ఉగాది,రంజన్ పండుగలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో హిందూ, ముస్లిం సోదరులతో స్థానిక ఎస్సై మల్లారెడ్డి అధ్యక్షతన శాంతి సమావేశం నిర్వహించారు.సిఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ ఉగాది పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని నల్లపోచమ్మ,ఆలయం వద్ద జరిగే ఎడ్లబండ్ల ఊరేగింపు,బోనాల పండుగ,రథోత్సవం కార్యక్రమాలను ఎలాంటి అల్లర్లులకు,ఘర్షణలకు తావివ్వకుండా మత సామరస్యంగా పండగలను జరుపుకోవాలని సూచించారు.అలాగే ముస్లిం సోదరులు రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు జరుపుకొని పండగను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలలో ఎవరైనా వ్యక్తులు అల్లర్లు ఘర్షణలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,ముస్లిం సోదరులు,ఎస్సై మల్లారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు వరికి ప్రభుత్వ కనీస మద్దతు ధరను పొందాలి

◆ సహకార సంఘం చైర్మన్ గింజుపల్లి శరత్



**బోధన్, మార్చి 28 (జనంసాక్షి) :** రైతులు వరికి ప్రభుత్వం అందించే కనీస మద్దతు ధరను పొందాలని కల్దుర్కి సహకార సంఘం చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గింజుపల్లి శరత్ కోరారు. శుక్రవారం బోధన్ మండలం కల్దుర్కి సహకార సంఘం మహాజన సభ చైర్మన్ గింజుపల్లి అధ్యక్షతన నిర్వహించారు. సంఘం కార్యదర్శి ఎస్ఎన్ చారి వార్షిక బడ్జెట్ మరియు జమా ఖర్చులు వివిధ వ్యాపారాల ద్వారా వచ్చిన లాభాల గురించీ చదివి వినిపించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యానికి సీరియల్ అందించి ఎవరు ముందు కోతకు వస్తే వారి నెంబరును అందించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అయితే రైతులు మెరుగైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వం అందించే కనీస మద్దతు ధరను పొందాలన్నారు. సహకార సంఘం పరిధిలో రైతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని చైర్మన్ గింజుపల్లి శరత్ స్పష్టం చేశారు. రైతులు పండించిన సన్న రకాల వడ్లను ప్రతి గింజతో సహా సొసైటీ ద్వారా కొనుగోలు చేయాలని, అలాగే అందరికి బోనస్ అందించాలని, రెండు లక్షల వరకు అప్పు ఉన్న ప్రతీ రైతుకు రుణ మాఫీ చేయాలనీ, రైతు భరోసాను ప్రతీ రైతుకు అందించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి చారి, సహకార సంఘం డైరెక్టర్లు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే సహకార సంఘం అభివృద్ధి




**చొప్పదండి, మార్చి 28(జనంసాక్షి) :** చొప్పదండి ప్రాథమిక సహకార సంఘంలో సభ్యులందరి సహకారంతోటే ప్రాథమిక సహకార సంఘం రాష్ట్రంలోనే కాక దేశంలో ముందంజలో ఉందని సహకార సంఘం పర్సనించార్జ్ ముమ్మాడి లక్ష్మణా చారిపేర్కొన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి యొక్క 74వ వార్షిక సర్వసభ్య సమావేశం సంఘ కార్యాలయంలో లక్ష్మీనాచారి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో 2023 -24 సంవత్సరం యొక్క వార్షిక నివేదికలను సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి చదివి సభ్యులకు వినిపించగా వారు ఆమోదించారు.ఈ సందర్భంగా పర్సన్ ఇంచార్జ లక్ష్మణాచారి గారు మాట్లాడుతూ చొప్పదండి సంఘం రాష్ట్రంలోనే కాకుండా దేశంలో మంచి పేరు సంపాదించుకుందని దీనికి అభివృద్ధికి విశేషకృషి చేసిన గత పాలకవర్గాలకు మరియు అప్పులు తీసుకొని సకాలంలో చెల్లించిన రైతులకు అంకితభావంతో పనిచేసిన సిబ్బందిని అభినందించారు. 2023-24 సంవత్సరానికి గాను రైతులకు వారి వాటాధనం పై 10 శాతము డివిడెండు ఈరోజు రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే సొసైటీ సిబ్బందికి ఒక నెల జీతం బోనస్ గా ఇవ్వడానికి చర్చించి ఆమోదించి తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం, రిటైర్డ్ జిల్లా సహకార అధికారి గుర్రం ఇంద్రసేనా రెడ్డి, మాజీ డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, లంబు రాజిరెడ్డి, నాంపల్లి మల్లయ్య, దుర్గం పద్మ, బండారి మల్లయ్య, కోస్న తిరుపతి రెడ్డి సత్తు నర్సయ్య గార్లు మరియు సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరిన న్యాయవాదుల నిరాహార దీక్ష



**గోదావరిఖని, (జనంసాక్షి) :** చంపాపేటలో ఇజ్రాయెల్ అనే న్యాయవాదిని నడిరోడ్డుపై దారుణంగా హత్య చేసిన దోసులను వెంటనే అరెస్ట్ చేయాలని ,అడ్వకేట్ రక్షణ చట్టం తీసుకరావాలని ,41 ఏ .సీఆర్పీసీని (BNSS 35(3)ని అమెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్ష లు శుక్రవారం నాటికి మూడోవ రోజుకు చేరుకున్నాయి. .ఈ మేరకు శుక్ర వారం ఖని కోర్ట్ ఎదుట ఏర్పాటు చేసిన దీక్ష శిబిరాన్ని అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ దండలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.రోజు రోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగి పోతున్నాయని,గతంలో వామన్ రావు దంపతుల హత్య ,నిన్నటికి నిన్న రంగారెడ్డి జిల్లా సీనియర్ న్యాయవాది ఇజ్రాయెల్ ను నడిరోడ్డుపై హత్య చేయటం హేయమైన చర్య అని అన్నారు.వెంటనే బాధ్యులపై చట్టరీత్యా చర్య తీసుకొని రక్షణ చట్టాన్ని ఈ అసెంబ్లీ సమావేశం లో బిల్లు ప్రవేశ పెట్టాలని,న్యాయవాద వృత్తికి గుదిబండగా ఉన్న 35(3)ని అమెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఇక్కడ బార్ అసోసియేషన్ నాయకులు ,సీనియర్ ,జూనియర్ న్యాయవాదులు ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్ ,గోసిక ప్రకాష్,చెలికల పద్మజ కోసన శ్రీనివాసరావు ,రాకం దామోదర్,పులిపాక ప్రవీణ్ కుమార్ ,ఇరుగురాల మహేందర్ ,సంతోష్,డి.లింగస్వామి ,ఎండి ఉమర్ ,జూపాక వెంకట్,మేడ చక్రపాణి, సంజయ్ కుమార్ ,పంగ శంకర్, సీతాకారి చంద్ర శేఖర్,చందాల శైలజ ,మురళీధర్ యాదవ్,బోడ సమ్మయ్య,నూతి సురేష్,ఎంచర్ల మహేష్,తదితరులు ఉన్నారు. పలు సంఘాల మద్దతు. కాగా దీక్ష శిబిరాన్ని బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంఎల్ ఏ కోరుకంటి చందర్ కౌశిక్ హరి , సిపిఐ నాయకులు గౌతమ్ గోవర్ధన్ కనకరాజు సందర్శించి సంఘీభావం తెలిపారు.

# రైతుల ఆర్థిక అభివృద్ధి సహకార సంఘాల లక్ష్యం

- **మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**



**చిగురుమామిడి, మార్చి 28(జనంసాక్షి) :** సహకార సంఘాలు రైతుల ఆర్థిక అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ రైతులకు సేవలందించాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్థ వార్షిక మహాసభ చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రబీ సీజన్ లో రైతులు కష్టించి పండించిన వరి పంట తూకం వేయడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, గ్రామంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే మంత్రి దృష్టికి వెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.అనంతరం చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రైతుల పరస్పర సహకారంతోనే సహకార సంఘం అభివృద్ధి చెందుతుందని, రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఇప్పటికే సహకార సంఘాల ద్వారా రైతులకు పలు సేవలు అందిస్తున్నామని, ప్రైవేట్‌కు దీటుగా రైతులకు పెట్రోల్,డీజిల్ అందిస్తున్నామన్నారు. రైతులకు పంట రుణాలు, విత్తనాలు, ఎరువులు, ధాన్యం విక్రయించే వరకు సంఘం ద్వారా రైతులకు సేవలందిస్తుందన్నారు.త్వరలో గోదాం నిర్మాణం ఏర్పాటుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో రైతులకు మరిన్ని సేవలందిస్తామని చైర్మన్ రమణారెడ్డి పేర్కొన్నారు. వీలైనంత త్వరలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని చైర్మన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు కరివేద మహేందర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య, చిట్టుమల్ల శ్రీనివాస్, తాళ్లపల్లి తిరుపతి, పోతరవేణి శ్రీనివాస్ యాదవ్,అందె స్వామి, కూతురు రవీందర్ రెడ్డి, చాడ శ్రీధర్ రెడ్డి, డిసిఓ ఆఫీస్ సీనియర్ ఇన్స్పెక్టర్ వనజ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు పన్ను మదింపు చేసిన పన్నును వడ్డీతో చెల్లించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 28 (జనంసాక్షి) :** జీఎస్టీ అమలులోకి వచ్చిన తొలి మూడు సంవత్సరాలలో పన్ను చెల్లింపు దారులు ఎదుర్కొన్న వివిధ సాంకేతిక సమస్యల వలన పన్ను చెల్లింపులలో వ్యత్యాసములు ఏర్పడినవి. వీటిపై జీ ఎస్టీ అధికారులు పన్ను మదింపు చేసి పన్ను, జరిమానా మరియు వడ్డీ చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసి ఉన్నారు. అయితే, సదరు పన్ను చెల్లింపు దారుల నుండి వచ్చిన విజ్ఞప్తులను పరిగణించి ప్రభుత్వం అట్టి పన్ను ను చెల్లించినచో జరిమానా మరియు వడ్డీలను మాఫీ చేయుటకు ఒక పథకం ప్రవేశపెట్టినది. దీని ప్రకారం, 2017-18, 2018 -19 మరియు 2019-20 సంవత్సరాలకు గాను మదింపు చేసిన పన్ను మొత్తాన్ని చెల్లించినచో దానిపై వేసిన జరిమానా మరియు వడ్డీలు మాఫీ చేయబడతాయి. అప్పీలేట్ అథారిటీ లేదా కోర్ట్ లో ఛాలెంజ్ చేసిన మదింపు ఉత్తర్వులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది. అయితే, సదరు మదింపు చేసిన పన్ను ఈ నెల 31 వ తేదీ లోపు చెల్లించిన వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకంను వినియోగించుకోదలచిన పన్ను చెల్లింపు దారులు 31 మార్చి 2025 లోగా పన్ను చెల్లించి, 30 జూన్ 2025 లోగా జీఎస్టీ పోర్టల్ ద్వారా సదరు దరఖాస్తు ను సమర్పించవలసి ఉంటుంది. కావున, అధిక సంఖ్యలో పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని, గడువు ముగియడానికి ఇంకా రెండు రోజుల సమయం మాత్రమే ఉన్న కారణంగా ఆసక్తి గల పన్ను చెల్లింపుదారులు దరఖాస్తు తో నిమిత్తం లేకుండా గడువు లోగా పన్ను చెల్లించవలసినదిగా సెంట్రల్ జీ ఎస్టీ కస్టమ్స్ ప్రిన్సిపాల్ చీఫ్ కమీషనర్ సందీప్ ప్రకాష్, స్టేట్ జీఎస్టీ కమీషనర్ శ హరిత తెలిపారు. గడువులోగా పన్ను చెల్లించుటలో గాని, ఆ తర్వాత దరఖాస్తు చేయడంలో గాని ఎటువంటి సమస్యలు వచ్చినా లేదా మరిన్ని వివరములు తెలుసుకొనదలచినా తమ పరిధి లోని జీఎస్టీ అధికారులను సంప్రదించ వలసినదిగా వారు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి

- **పిట్ల కృష్ణ మహారాజ్**

**ఎడపల్లి, మార్చి 28 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని మల్లారం శ్రీశ్రీశ్రీ బాలయోగి పిట్ల కృష్ణ మహారాజ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలోని దాస్ హనుమాన్ వద్ద ఎడపల్లి స్వాముల ఆధ్వర్యంలో శ్రీ అఖండ 108 హనుమాన్ చాలీసా పారాయణం 5 వ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ దీక్ష స్వాములు, భక్తుల సమక్షంలో శ్రీ హనుమాన్ చాలీసా పారాయణము 108 సార్లు పూర్తి చేయడం జరిగింది. హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం స్వామివారికి పంచామృత అభిషేకం, తమలపాకుల అర్చన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్ల కృష్ణ మహారాజ్ భక్తులకు ఆధ్యాత్మిక సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు రత్నాకర్ రెడ్డి, సుదర్శన్, జికే కుమార్, రాహుల్ సెట్, కటకం సుధాకర్, సంజయ్ కులకర్ణి, బబ్లూ గౌడ్, అరవింద్ తో పాటు



ఇతర స్వాములు, మండల హనుమాన్ దీక్ష స్వాములు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



**చొప్పదండి, మార్చి 28 (జనంసాక్షి) :** మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట ఎస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.చొప్పదండి మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ముస్లిం సోదరులు పవిత్ర మాసమైన రంజాన్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవడమే కాకుండా కఠిన ఉపవాస దీక్షలను పాటించడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో హిందూ ముస్లిం కుటుంబాలు సోదర భావంతో కలిసిమెలిసి ఒకే కుటుంబ సభ్యుల్లా ఉంటారని, ఇటువంటి మంచి పరిణామం దేశ సమైక్యతకు అద్దం పడుతోందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటుదన్నారు. కార్యక్రమంలో మండల తహసీల్దార్, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే దేశం ఒకే ఎన్నిక



**గాంధారి, మార్చి 28 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ గాంధారి మండల శాఖ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నికపై బీజేపీ దృష్టికోణం అంశంపై బీజేపీ మండల అధ్యక్షుడు ఈ కొల్లా మధుసూదన్ రావు, అధ్యక్షతన వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది.ఒకే సారి నిర్వహించడం వల్ల ఆర్థికంగా ఎంతో ఖర్చు ఆదా అవుతుందని, రాజకీయ పార్టీలకి, పోటీ చేసే అభ్యర్థులకి కూడా ఆర్థికంగా ఖర్చు తక్కువ అవుతుంది అని అన్నారు. కాంగ్రెస్, ఇతర ప్రతి పక్షాల నేతలు కూడా ఎన్ని కుట్రలు చేసినా దేశానికి ఉపయోగ పడే ఈ బిల్లు ను రాబోయే వర్షాకాల సమావేశాలలో యెట్టి పరిస్థితుల్లో బిల్లు ఆమోదం పొంది రామోయే ఎన్నికలు జమిలీ ఎన్నికలే జరుగుతాయని అన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త ఈ అంశంపై ప్రతి బీజేపీ కార్యకర్త, ప్రజలకి ఈ అంశంపై చర్చ పెట్టాలని అన్నారు. ప్రజలకు ఉన్న అపోహలు తొలగించకపోతే ప్రతిపక్షాల ఆరోపణలు నిజం అని ప్రజలు అనుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు సాయిబాబా, బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, మండలం ఉపాధ్యక్షులు హుస్సేన్ బాలా అర్జున్ గౌడ్, మాణిక్ రావు, కుమార్ గోవర్ధన్, బాబు సాయిరాం, సందీప్, ప్రవీణ్, ఈ కార్యక్రమంలో పాలొనడం జరిగింది.

# ఆంజనేయస్వామి మండల మహాపడిపూజ



**పిట్లం,మార్చి28,(జనంసాక్షి) :** ఆంజనేయ స్వామి మహా మండల పడిపూజను ఏప్రిల్ 1వతేదీన మంగళవారం వీర హనుమాన్ మందిరంవద్ద సాయంత్రం 7గంటల 5నిమిషాలకు నిర్వహిస్తున్నామని తిమ్మనగర్ హనుమాన్ సేవా సమితి స్వాములు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ జగద్గురువు విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి ఆశీస్సులతో,హనుమత్ ఉపాసకులు శ్రౌతి రాజేశ్వర్ శర్మ గురుస్వామి మల్లూరు పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని అన్నారు.అదే రోజు మధ్యాహ్నం 1గంటలకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కలదు అని తెలిపారు. సాయత్రం 7.05నిమిషాలకు పడిపూజ,భజన కార్యక్రమం కలదు అని కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనలని తెలిపారు.ఈ పూజ కార్యక్రమం జ్యోషి శేఖర్ పంతులుచే జరిపిస్తున్నట్లు తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు




పిట్లం,మార్చి28,(జనం సాక్షి) పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గల భారత్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా పిట్లం మస్జిద్ యే కమిటీ సదర్ యాదుల్,జుక్కల్ యూత్ అసెంబ్లీ అధ్యక్షుడు ఇమ్రోజ్ తో పాటు,ముస్లింసోదరులకు ఖజూర్ తినిపించి ఉపవాస దీక్షను విడిపించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ మనోజ్,వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు బాబు దొర,మోహన్ రెడ్డి,రాంరెడ్డి, బొడ్ల రాజు,మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘ ప్రతినిధులతో జిఎం సమావేశం

**గోదావరిఖని, (జనంసాక్షి) :** రామగుండం ఏరియా .1 జియం కార్యలయంలో గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఆర్జీ. 1 వివిధ విభాగాల అధికారులతో ఆర్జీ. 1 జిఎం డి. లలిత్ కుమార్ అధ్యక్షతన ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ . సందర్భంగా జియం తెలియజేస్తూ గత నెలలో జరిగిన నిర్మాణాత్మక సామావేశంలో తీసుకున్న నిర్ణయాలు కొన్ని పరిష్కారం జరిగినవని మరికొన్ని జరగవలసి ఉన్నదని అన్నింటికి సానుకుల వాతావరణంలో పరిష్కారం జరుగుతాయని తెలిపారు.ఇట్టి కార్యక్రమములో గుర్తింపు సంఘం ప్రతినిధులు వివిధ సమస్యలు మీదా చర్చించడం జరిగినది. ఎజెండా అంశాలు ఆర్జీ1 ఏరియా లెవెల్ స్ట్రక్చర్ కమిటీ ఎజెండాలోని కొన్ని ప్రాదాన అంశాలను పేర్కొనడం జరిగినది ఈ సమావేశంలో జిడికె వన్ ఇంక్లయిన్‌లో మ్యాన్ రైడింగ్ చైర్ సిస్టం సర్ఫేస్ నుండి 12 లెవెల్ వరకు ఏర్పాటు చేయాలని గతంలో కోరడం జరిగింది, కానీ యాజమాన్యం కొంతవరకు పనులు చేసి నిలిపివేశారు, దీని ఏర్పాటు కోసం గనిలో టన్నలు కూడా కొట్టడం జరిగింది, మళ్లీ పనులు ప్రారంభించి మ్యాన్ రైడింగ్ చైర్స్ సిస్టం ను ఏరాృటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. ఆర్జీ వన్ లో ఉన్న అన్ని క్యాంటీన్‌లలో ఉన్నటువంటి చపాతి మెషీన్‌లు గత ఆరు, ఏడు సంవత్సరాల క్రితం సింగరేణి కంపెనీ లక్షల రూపాయలు ఖర్చుపెట్టి చపాతి మిషన్లను ఏర్పాటు చేయడం జరిగింది, కానీ అట్టి మిషన్లను వాడకుండా ఏ కారణం చేతనో పక్కకు పెట్టినారు. వాటిని వాడకలోకి తీసుకువచ్చేందుకు దానికి సంబంధించిన కంపెనీ ద్వారా మెకానిక్ ను రప్పించి అట్టి మిషన్లను వాడే విధంగా చర్యలు తీసుకొని, కార్మికులకు క్యాంటీన్లో టిఫిన్ సౌకర్యం కల్పించాలి. జిడికె ఓసిపి 5లో బ్లాస్టింగ్ సెక్షన్‌లో ఎక్స్ ప్లోజివ్ ను ట్రాన్స్పోర్ట్ చేసే వ్యాన్ ను 3 ఒకటి ఏర్పాటు చేయాలి. అదేవిధంగా కార్మికులను పని స్థలాల్లోకి తీసుకువెళ్లేందుకు క్యాంపర్ వెహికల్ ను ఏర్పాటు చేయాలి. ఆర్జీవన్ జీయం ఆఫీస్ పక్కన ఉన్న గ్రౌండ్లో చాలామంది కార్మికులు వారి కుటుంబ సభ్యులు కాలనీవాసులు ఉదయం, సాయంత్రం సమయాల్లో వాకింగ్ మరియు వివిధ రకాల ఎక్సర్సైజులు చేసేందుకు ఎ వస్తున్నారు. వీరికి అక్కడ ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేసి వారికి సౌకర్యం కల్పించగలరు.ఆర్జీ వన్ ఏరియాలో ఉన్న గనులలో బిట్ షార్పనర్ లకు డస్ట్ అలవెన్స్ చెల్లించడం లేదు, కనుక వారికి డస్ట్ అలవెన్స్ చెల్లించేందుకు చర్యలు తీసుకొనగలరు. ఆర్జీవన్ ఏరియాలో సింగరేణి హాస్పిటల్‌లో రేడియాలజిస్ట్ డాక్టర్ లేకపోవడం మూలంగా అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ లక్షల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన అట్టి మిషన్ వృధాగా పడి ఉన్నది. రేడియాలజిస్టు లేకపోవడం మూలంగా హాస్పటల్ కు వచ్చే రోగులకు స్కానింగ్ పరీక్షల కోసం బయటికి వెళ్లి చేయించుకోవడం వల్ల వారికి ఆర్థిక భారం పడుతుంది. అదే విధంగా సింగరేణి సంస్థకు కూడా ఆర్థికంగా నష్టం జరుగుతుంది. కనుక వెంటనే ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషను వినియోగంలోకి తెచ్చేందుకు రోగులకు స్కానింగ్ పరీక్షలు చేసేందుకు డాక్టర్ను వెంటనే నియమించాలని, లేదంటే ఔట్సోర్సింగ్ ద్వారా నైనా రేడియాలజిస్టు డాక్టర్ ను నియమించేవిధంగా చర్యలు తీసుకోవాలి.ఆర్జీవన్ ఏరియాలో రెండు స్విమ్మింగ్ పూల్‌లు ఉన్నవి. ఒకటి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో, రెండోది గాంధీనగర్‌లో ఉన్నవి. ఇట్టి స్విమ్మింగ్ పూల్‌లకు నీళ్లు సరిపోకపోవడం వల్ల గతంలో రెండు బోర్లు మంజూరు చేయడం జరిగింది కానీ ఇంతవరకు మంజురైన బోర్లు వేయలేదు. దీనివల్ల స్విమ్మింగ్ ఫూల్‌లో నీళ్లు లేక కార్మికులు, వారి కుటుంబాలు ఈత నేర్చుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. కనుక వెంటనే మంజూరైన బోర్లు వేసి స్విమ్మింగ్ పూల్ లకు నీటి సౌకర్యం కల్పించాలి. జిడికె 11 ఇంక్లైన్ లో సపోర్ట్ మెన్ ముఖద్దం, లైన్మెన్ ముఖద్దం, టెండాల్ మొఖద్ధం పోస్టులు ఖాళీగా ఉన్నవి. వాటిని భర్తీ చేయాలి. ఏరియా వర్క్ షాప్‌లో ఎలక్ట్రిషన్లు, ఫిట్టర్లు చాలా తక్కువగా ఉన్నారు, కాబట్టి వాటిని భర్తీ చేయగలరు. జిడికె టూ ఇంక్లైన్‌లో ఓవర్ మెన్ రూములలో కంప్యూటర్లు, కూలర్లు మరియు పర్నిచర్‌ను ఏర్పాటు చేయగలరు. వేసవికాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నందున సెక్యూరిటీ విభాగంలో అన్ని పోస్టుల వద్ద పని చేస్తున్న సెక్యూరిటీ గార్డుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి, చల్లని త్రాగు నీటిని ఏర్పాటు చేయగలరు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ శ్రీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం, రంగు శ్రీనివాస్, యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, అధికారులు డివి రావు, చంద్ర శేఖర్, రమేష్, కిరణ్ రాజ్ కుమార్, జితేందర్ సింగ్, వర ప్రసాద్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, హన్మంత రావు, ఎఐటియుసి నాయకులు మదమ మహేష్, వెంకట రెడ్డి, మల్లిఖార్జున్, అశోక్, సిద్దమల్ల రాజు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల ఇళ్ల సమస్య మొదటి ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరిస్తా

◆ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ◆ ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని సన్మానించిన ప్రణవ్

**హుజురాబాద్, మార్చి 28 (జనంసాక్షి):** హుజరాబాద్ జర్నలిస్టుల ప్రధాన సమస్య ఇళ్ల స్థలాల విషయంలో తాను గతంలో ఇచ్చిన మాటకే కట్టుబడి ఉన్నానని, మొదటి ప్రాధాన్యతగా తీసుకొని జర్నలిస్టుల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం జర్నలిస్టుల ఇళ్ల సమస్యల పరిష్కారం కోసం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సింగపూర్ లోని ప్రణవ్ నివాసంలో కలిశారు. హుజురాబాద్ ప్రెస్ క్లబ్ కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఆయన శాలువాలతో సత్కరించారు .ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కాయిత రాములు కామని రవీందర్‌లు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయినా ఇళ్ల స్థలాల విషయం గురించి మరోసారి ప్రణవ్ కు వివరించారు. తమ ఇళ్ల స్థలాలపై కేసు వేసిన కాంగ్రెస్ నాయకున్నీ వెంటనే కేసు ఉపసంహరించుకునేలా చేయాలని దీంతోపాటు వెంటనే విద్యుత్ అధికారు లతో మాట్లాడి మీటర్లు ఇప్పించేలా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.ఎమ్మెల్సీ ఎన్నికల ముందు జర్నలిస్టుల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పిన విధంగానే సమస్యను త్వరలో పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. అలాగే విద్యుత్ మీటర్ల కేటాయింపు కోసం హుజురాబాద్ ట్రాన్స్కో డిఈతో ఆయన మాట్లాడారు. విద్యుత్ మీటర్లు బిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, బొడ్డు శ్రీనివాస్, పోతరాజు సంపత్, తాటిపాముల దేవేందర్, నాగవెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

**ట్రాన్స్కో డిని కలిసిన హుజురాబాద్ ప్రెస్ క్లబ్**

హుజురాబాద్ జర్నలిస్టులుగా సాధించుకున్న ఇళ్ల స్థలాలలో ఇల్లు కట్టుకున్నామని, వెంటనే కట్టుకున్న ఇళ్లకు విద్యుత్ మీటర్లు అందించాలని ట్రాన్స్కో డిఈకి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాయిత రాములు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం తమకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తే వాటిలో తాము ఇల్లు కట్టుకున్నామని ఇంటి నెంబర్ ఆధా రంగా మీటర్లు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన డిఈ ఇదే అంశంపై పై అధికారులకు తెలియజేసి నిబంధనల ప్రకారం మీటర్లు ఇప్పించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కోరం సుధాకర్ రెడ్డి ,నంబి భరణి కుమార్, చిలుక మారి సత్యరాజ్, వేల్పుల సునీల్, రవీందర్ రెడ్డి, మాచర్ల రాజు, సమ్మెట సతీష్ ,పబ్బ తిరుపతి, అజీమ్, దేవేందర్, పాల్గొన్నారు.



# సామాజిక అంశాల సమాహారం పద్య దర్శిని

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 28 (జనంసాక్షి) :** సామాజిక అంశాలపై పద్యాల ద్వారా పరిష్కార మార్గాన్ని కోరే విధంగా రాసిన పుస్తకంలో అనేక చమక్కులతో ఆలోచించే విధంగా గంగా ప్రసాద్ రచనలో ఎన్నో పద్యాలున్నాయని ప్రముఖ కాలమిస్ట్ రచయిత జి లచ్చుయ్య్య అన్నారు.ప్రముఖ సంఘ సేవకులు పున్న రాజేశ్వర్ మాట్లాడుతూ కవి రచయిత గంగప్రసాద్ ఉపాధ్యాయులుగా కవిగా రాణిస్తూ పద్యరచనలో ఎన్నో మెలుకువలు పాటిస్తున్నారని, ఛందస్సులో ఆరి తేరి మంచి కవిగా రచనలు చేస్తున్నారని అన్నారు.నమిలి కొండ సునీత ఈ పుస్తకాన్ని సమీక్షిస్తూ పద్యాల్లో ఉన్న చందస్సును చాలా గొప్పగా ఈ పుస్తకంలో ఉపయోగించారు అన్నారు.తెరవే జిల్లా అధ్యక్షులు శిక్షకు మాట్లాడుతూ శాంతి సేవలో ఎన్నో రచనలను అందించిన కవి గంగా ప్రసాద్ గతంలో అనేక రచనలను అందించాలని అన్నారు.నిత్య చైతన్య శీలిగా అవధానం ప్రక్రియలోని పలు అంశాలపై పద్యస్ఫూర్తి కలిగిన వారుగా పలు సాహితీ అంశాలలో రచించేస్తూ చందు వైవిధ్య ఫలితంగా సమస్య పురాణాలు చేసిన తీరు ఎంతో ఆకట్టుకున్నాదని పలువురు కవులు అభిప్రాయపడ్డారు.ప్రముఖ గదులు కవి సూరారం శంకర్ మాట్లాడుతూ పది రచనలు వారి చేరిన వారిగా గంగా ప్రసాద్ పర్యదర్శిని పుస్తకంలో తన ప్రతిభను చూపారని అన్నారు. మధ్యదర్శిని పుస్తకం సాహిత్య సాంస్కృతిక సమాహారంగా ప్రసహృదయాలను ఆకట్టుకుంటున్నదని ఎంతో ప్రతిభతో కూడుకున్న ఉపాధ్యాయ మెలుకువలు ఈ పుస్తకంలో కనిపిస్తాయని మంద పీతాంబర్ అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు పున్న రాజేశ్వర్,ప్రముఖ కాల మిస్టర్ లచ్చుయ్య,సూరారం శంకర్,మందపీతాంబర్,నాగభూషణం,మోహనరాజ్, రామచంద్రం, సునీత,కాశ నర్సయ్య్య,తిరుపతి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనంలో తమ కవిత గానాలను చేశారు.పలువురు కవులు తమ కవిత గానాలను అందించగా వారిని సన్మానించడం జరిగింది.శుక్రవారం సాయంత్రం సీనియర్ సిటిజన్స్ కార్యాలయం లో కవి రచయిత గంగా ప్రసాద్ రాసిన పుస్తకాన్ని డాక్టర్ జి లచ్చుయ్య్య ఆవిష్కరించారు.



## రామగుండం మోడల్ స్కూల్‌లో ఘనంగా వార్షిక దినోత్సవ వేడుకలు

◆ అలరించిన విద్యార్థుల నృత్య ప్రదర్శన



**రామగుండం, (జనంసాక్షి) :** రామగుండం మోడల్ స్కూల్లో శుక్రవారం వార్షిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి సదానందం అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్గాం మండల తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, మండల విద్యాధికారి కె ఏకాంబరం హాజరై మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్నత ఆలోచనలతో ముందుకు వెళితే భవిష్యత్తు పలువురికి ఆదర్శంగా నిలుస్తుందని సూచించారు. ఈ సందర్భంగా పలు క్రీడలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె శ్రీనివాస్, సి సబిత, ఎం రాజ్ కుమార్, సిహెచ్ సౌజన్య పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సాగిన బోధన్ సహకార సంఘం మహాజన సభ



**బోధన్, మార్చి 28 (జనంసాక్షి) :** బోధన్ సహకార సంఘం మహాజన సభ శుక్రవారం అధ్యక్షులు ఉద్మీర్ లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మేరకు సహకార సంఘం కార్యదర్శి దేశ్ ముఖ్ ఉమాకాంత్ 01-04-2024 నుండి 30-09-2024 వరకు నిర్వహించిన సంఘం ఆర్థిక లావాదేవీలను చదివి వినిపించగా సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. వరి కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించడంతోపాటు డీసీఎంలు డాక్టర్ల ద్వారా వడ్లు తోలడానికి అనుమతించాలని, చెక్కీ క్యాంపు గోదాంలో ప్రహరి గోడ నిర్మించాలని, మావందికుర్దు గోదాములో చిన్న చిన్న రిపేర్లు మరియు 2 రూములను నిర్మించాలని తీర్మానించడం జరిగింది. రైతులకు రెండు లక్షల రుణమాఫీనీ వెంటనే మాఫీ చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి దేశ్ ముఖ్ ఉమాకాంత్, వీడీసీ చైర్మన్ గంగాధర్ రావు పట్వారీ, శివాలయం కమిటీ చైర్మెన్ హరికాంత చారి, సంఘ డైరెక్టర్లు తోకల చిన్న సాయన్న, సింగం లక్ష్మిణ్, వేగారి పోషెట్టి, పులి సాయమ్మ, దాసరి సుధాకర్, సంఘ సభ్యులు నక్క లింగారెడ్డి, సూర లింగారెడ్డి, పోతారెడ్డి, సూర లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చిగురుమామిడి, మార్చి 28(జనంసాక్షి) :**రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు చిగురుమామిడి మండలం కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడానికి పట్టుదలతో పనిచేయాలని నాయకులకు సూచించారు. మంత్రి కలిసిన వారిలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందే పరుశరాములు, నాయకులు సాంబారి బాబు, ఎనగందుల లక్ష్మణ్, అందే సురేష్, మిట్టపల్లి ఆదర్శ్, జిల్లెల్ల రమేష్, ఖాతా తిరుపతి తదితరులు ఉన్నారు.

### ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు భారతీయ జనతా పార్టీ

# కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం

## - పాల్గొన్న పెద్దపల్లి జిల్లా నేతలు



సుల్తానాబాద్,మార్చి 28(జనంసాక్షి) :
రైతు భరోసా నిధులు వెంటనే రైతు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తూ ఉమ్మడి కరీంనగర్, కలెక్టరేట్ వద్ద జరిగిన బిజెపి ధర్నా కార్యక్రమానికి పెద్దపల్లిజిల్లా బిజెపి నేతలు హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొల్లేటి శ్రీధర్ రెడ్డి హాజరై నారు.వారితో పాటు కరీంనగర్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి , సిరిసిల్ల అధ్యక్షులు జగిత్యాల జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే చెప్పిందో రైతు భరోసా నిధులను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని, అలాగే వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి మాట్లాడుతూ పంటల బీమా యోజన వెంటనే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని, ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని ,ఎస్సారెస్పీ,ఎల్ఎండి నీళ్లను పంటలకు చివరి వరకు నీళ్లు అందించాలని, అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు వెంటనే ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.లేదు అంటే రైతుల పక్షాన ఉండి మహా దర్న కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. వీరితోపాటు పెద్దపెల్లి భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు కడారి అశోక్ రావు, గర్రెపల్లి నారాయణస్వామి అమరగాని ప్రదీప్ కుమార్ గౌడ్ సౌదరి మహేందర్ యాదవ్, కొమ్ము తిరుపతి యాదవ్, జంగా చక్రధర్ రెడ్డి, చాతరాజు రమేష్ నాగుల మల్యాల తిరుపతి,బెజ్జంకి దిలీప్, శివంగరి సతీష్, ఉ షణ అన్వేష్, పాల్గొన్నారు.





## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మేకల తిరుపతి రెడ్డి

**సుల్తానాబాద్,మార్చి 28(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలను శుక్రవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. హెూరాహెూరీగా జరిగిన ఎన్నికలలో 41 మంది న్యాయవాదులు ఓటు హక్కు వినియోగంచుకున్నారు. అధ్యక్ష స్థానానికి మేకల తిరుపతి రెడ్డి, పడాల శ్రీరాములు పోటీపడగా మేకల తిరుపతి రెడ్డి 31 ఓట్లతో అధ్యక్షుడు గా విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా బోయిని భూమయ్య, ఉపాధ్యక్షులుగా అవునూరి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా సామల రాజేంద్ర ప్రసాద్, కోశాధికారిగా చీకటి సంతోష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా బొబ్బిలి శ్యాం, లైబ్రరీ కార్యదర్శిగా గుడ్ల వెంకటేష్, మహిళా ప్రతినిధి గా పి. సంధ్యారాణి, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పబ్బతి లక్ష్మి కాంతరెడ్డి, భూసారపు బాలకిషన్ ప్రసాద్, మాదూరి ఆంజనేయులు, ఆలూరి శ్రీనివాస రావు, ఆకారపు సర్వోత్తమ్ రెడ్డి, టీకే సత్యనారాయణ, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జోగుల రమేష్, ఆవుల శివకృష్ణ, ఆరెల్లి రాము, వంగల యుగేందర్ రెడ్డి, రుద్రారపు నరసయ్య, దొడ్డిపల్లి సూర్యనారాయణ లను ఎన్నుకున్నారు. పడాల అంజయ్య, రుద్రారపు నర్సయ్య లు ఎన్నికల అధికారుల పర్యవేక్షణ లో ఎన్నికలు నిర్వహించారు.

## పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ సపాయి జీతాలు వెంటనే చెల్లించాలని ఎంపీడీవో కు వినతిపత్రం

సుల్తానాబాద్,మార్చి 28(జనంసాక్షి) : గత ఐదు నెలలుగా సుల్తానాబాద్ మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో పనిచేసే సఫాయి కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఆవునూరి సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్యదర్శన్ రావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ వేతనాలతో పనిచేసే సఫాయి కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సఫాయి కార్మికులకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించి వారిని ఆదుకోవాలని ఆవునూరి సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ఆషాడం ముఖేష్, జిల్లా నాయకులు ఏదులశంకర్ క్యాదాషి రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# పరువు హత్యలపై పోలీసులు దృష్టి సారించాలి

## ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి

### జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్

**సుల్తానాబాద్,మార్చి 28(జనంసాక్షి) :**
పరువు హత్యలపై పోలీసులు ముందస్తు దృష్టి సారించాలని, ముప్పిరి తోటలో జరిగిన హత్య సంఘటనలను ఇకముందు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ స్పష్టం చేశారు. శుక్రవారం ముప్పిరి తోట గ్రామంలో మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రేమ వ్యవహారం చిలికి చిలికి గాలి వానల తయారై పరువు హత్యలకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలిసి తెలియని వయసులో ప్రేమ లో పడి తల్లిదండ్రులను ఇబ్బందుల పాలు చేసే యువత , యువతి లు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కని పెంచిన తల్లిదండ్రులను కాదని ప్రేమ వ్యామోహంతో చివరికి హత్యలు జరిగే ఘోరమైన పరిస్థితులు దాపురిస్తున్నాయని, ముఖ్యంగా ప్రేమించే ముందు మన కుటుంబ పరిస్థితులతో పాటు తల్లిదండ్రుల ఆలోచన విధానాన్ని గమనించి, ప్రేమ వ్యవహారాలలో జోక్యం చేసుకోకూడదని అన్నయ్య గౌడ్ సూచించారు. నేటి సమాజంలో ప్రేమకు ఉన్న అర్థం, కనీ పెంచిన తల్లిదండ్రులకు లేకపోవడం దురదృష్టకరమన్నారు. కులాల పేరుతో జరుగుతున్న ప్రేమ వ్యవహారాలను, ఇప్పటికైనా విడనాడాలని పూర్తిస్థాయిలో వాటికి స్వస్తి పలకాలని అన్నయ్య గౌడ్ సూచించారు. ప్రేమ వ్యవహారాలలో పోలీసులు ఎప్పటికప్పుడు నిఘా పెంచి, హత్యల వరకు దారి తీసే పరిస్థితులు ఉత్పన్నం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### జాతీయ బీసీ విద్యార్థి సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్



**సుల్తానాబాద్,మార్చి 28(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు, తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించింది.ఈ సందర్భంగా మల్యాల సంజీవ్ గౌడ్ మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకానికి అప్లై చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఎమ్మార్వో కార్యాలయంలో ఇన్కమ్, క్యాస్ట్ సర్టిఫికెట్స్ కొరకు సర్వర్ ప్రాబ్లం వల్ల చాలామంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఏప్రిల్ 25 వరకు ఈ పథకానికి గడువు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**సుల్తానాబాద్,మార్చి 28(జనంసాక్షి) :**
మండలం లోని కాట్నపల్లి గ్రామానికి చెందిన దాసరి వెంకటేష్, గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, మృతుని భార్య హారిక, కూతురు సమీక్ష, అశ్విక, కుటుంబ సభ్యులకు దశ దిన కార్యక్రమానికి తోటి పదవ తరగతి, 1999-2005 సంవత్సరం జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదివిన విద్యార్థులు తమ వంతుగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరికి ఏ ఆపద వచ్చినా ఎల్లప్పుడూ తమ వంతు సాయం అందించి ఇలాగే కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వి మనోజ్ మేస్త్రి కాట్నపల్లి, పూసాల రాజుకుమార్, అజ్జు, వడ్లూరి ఉన్న శ్రీధర్, శ్రీకర్, హమీద్, మారవేణి శ్రీను, గౌస్, సునీల్, సాగర్ బొమ్మ శ్రీధర్, దేవేందర్ అర్జున్, పరుశరామ్, మధు, బూరుగు రాకేష్ గౌడ్, పవన్ బుర్ర రాజు గౌడ్, బండ శ్రీనివాస్, పదవ తరగతి మిత్రులందరూ పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బీజేపీ రాష్ట్ర యువ నాయకులు డాక్టర్ ఏగోలపు సదయ్య గౌడ్

**ఎలిగేడు,మార్చి 28(జనంసాక్షి) :**
ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో పురేళ్ల సాయికుమార్ గౌడ్ మృతి చెందగా శుక్రవారం, పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఏ గోలపు సదయ్య గౌడ్,ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు అందించాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







**పెద్దపల్లి,మార్చి 28(జనంసాక్షి) :**
పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ జాబితా సవరణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు, జే. అరుణ శ్రీ లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో కంటే నిర్వహించిన ఎన్నికల కంటే మెరుగ్గా రాబోయే రోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు, అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్ర పట్ల , విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య, సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతంగా నడుస్తున్న మహిళా టైలర్స్ శిక్షణ కార్యక్రమం

పెద్దపల్లి,మార్చి 28(జనంసాక్షి) :
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా మహిళా సంఘాల సభ్యులచే బడి పిల్లల యూనిఫార్మ్స్ కుట్టడం కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరువ తో అదనపు నిధుల నుండి జిల్లాలో 3 చోట్ల ఏర్పాటు చేయబడిన మహిళా టైలర్స్ శిక్షణ కొరకు 13 మండలాల మరియు అర్బన్ మహిళా సంఘాల సభ్యులకు శనివారం నుండి తేదీ (22/03/2025 –31/03/2025) నుండి నడుస్తున్న సుల్తానాబాద్ మండల సమాఖ్య కార్యాలయం నందు ఓదెల,శ్రీరాంపూర్,ఎలిగేడు,జూలపల్లి ,సుల్తానాబాద్ రూరల్ అండ్ అర్బన్ , కమాన్పూర్ శ్రీ ఆదివారహ టైలరింగ్ కో–ఆపరేటివ్ సొసైటీ నందు పెద్దపల్లి కమాన్పూర్ రామగిరి ముత్తారం మంథని రూరల్ అండ్ అర్బన్ , ఎన్టీపీసీ, విక్టరీ ఫ్యాషన్ డిజైనర్ సంస్థ నందు వారి యొక్క శిక్షణ సంస్థ నందు అంతార్గం పాలకుర్తి ధర్మారం పెద్దపల్లి అర్బన్ రామగుండము అర్బన్ మండలాల వారికీ గత 7 రోజుల నుండి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందనీ ఈ సెంటర్ల లో జరుగుతున్న శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు( డి ఆర్ డి ఓ) శుక్రవారం పరిశీలించారు.

# గాయత్రి విద్యానికేతన్ లో రోబోటిక్ (ఎ 1) వర్క్‌షాప్

✧ విద్యార్థులకు రోబోటిక్స్‌లో ప్రావీణ్యత సాధించే అవకాశాలు
✧ గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్





పెద్దపల్లి,మార్చి 28(జనంసాక్షి) : పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో శుక్రవారం పాఠశాలలో రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన కల్పించే మరియు విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరిచే ఉద్దేశంతో బాట్ లైవ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక రోబోటిక్ వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రోబోటిక్స్ ఫిలాసఫీలు, ప్రాథమిక సర్క్యూట్‌ల తయారీ, ప్రోగ్రామింగ్ మరియు ఆవిష్కరణల పై సమగ్ర అవగాహన పొందారు. ఈ సందర్భంగా 6 వ తరగతి విద్యార్థిని ఎ దివిజ. మాట్లాడుతూ తను నేర్చుకున్నది వివరించడం జరిగింది. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ వర్క్‌షాప్‌లో విద్యార్థులు రోబోట్లను నిర్మించడం, వాటిని ప్రోగ్రామ్ చేయడం మరియు వివిధ పనులను చేయించడం వంటి అంశాలను ప్రాక్టికల్‌గా నేర్చుకున్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతిక ఆసక్తిని ప్రోత్సహించి, భవిష్యత్తు సాంకేతిక ప్రపంచానికి సన్నద్ధం చేయడంలో ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలు నేటి యువతకు అత్యంత ముఖ్యమైనవి. ఈ వర్క్‌షాప్ ద్వారా మా విద్యార్థులకు రాబోయే టెక్నాలజీ మార్పులను అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పించడం సంతోషకరం. రోబోటిక్స్‌లో ప్రావీణ్యత సాధించడం వల్ల భవిష్యత్తులో పరిశ్రమలలో మంచి అవకాశాలు లభిస్తాయి. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పాఠశాల మరియు టీచర్లు ఇలాంటి కార్యక్రమాలను మరింత ప్రోత్సహించాలి" అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, బాట్ లైవ్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ కుమార్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు విస్తృతంగా హాజరయ్యారు.



## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో (సిపిపియన్ డి టి) సమావేశం

- జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ నిర్వహించాం

- డాక్టర్ అన్న ప్రసన్న కుమారి.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**పెద్దపల్లి,మార్చి 28(జనంసాక్షి) :**
జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో శుక్రవారం (పి.సి.పియన్.డి.టి.) అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించారు .డా. జి. అన్నా ప్రసన్నకుమారి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమీషనర్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ టీమ్ సభ్యులు తనిఖీ నిర్వహించారు అని అన్నారు. జిల్లాలో (31) స్కానింగ్ కేంద్రాలకు గాను 30 స్కానింగ్ కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. ఇందులో ఒక స్కాన్ సెంటరు సీజ్ చేయడం జరిగినది అని అన్నారు. 15 కేంద్రాలకు నోటీస్ లు జారీ చేశామని. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మరియు టీమ్ సభ్యులు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నందుకు అడ్వైజరి కమిటీ సభ్యులు అభినందించారు మరియు సహకారాన్ని అందిస్తాము అని అన్నారు. ఈ సమావేశంలో డా. శ్రీధర్, డి.సి.హెచ్.ఎస్., డా. వి. వాణిశ్రీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ (యం.హెచ్.ఎన్), డా. శ్రీదేవి , గైనకాలజిస్ట్, డా. రవీందర్ (పిడియాట్రిషియన్),కె. రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి, అధ్యక్షులు, సరస్వతి, జిల్లా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ పనులు త్వరగతిన పూర్తిచేయాలి

### మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి,మార్చి 28(జనంసాక్షి) :**
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి మరియు రాంపల్లి లోని డబల్ బెడ్ రూమ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్లు,తాగునీటివాటర్ ట్యాంకులు,మురికాలువలు ఇతరత్రా పనులు పూర్తి కవస్తున్నాయని ఇంకా ఏమైనా పెండింగ్ ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని గుత్తెదారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్,వర్క్ ఇన్స్పెక్టర్ రాముడు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.